కరీంనగర్ వార్త
శుక్రవారం 12, ఆగష్టు 2022 | 16 పేజీలు



## రికార్డుల తనిఖీ చేసిన కలెక్టర్



16లో...

మువ్వన్నెల పతాకాలతో రెపరెపలు

నగరంలో ఫ్రీడం రన్ విజయవంతం

వేలాదిగా తరలివచ్చిన యువకులు, విద్యార్థులు, అధికారులు

ప్రధానాకర్షణగా 500 మీటర్ల భారీ జాతీయ పతాకం

రాష్ట్ర మంత్రి గంగుల కమలాకర్

# త్రివర్ణమయమైన కరీంనగర్

**కరీంనగర్ బ్యూరో, ప్రభాతవార్త:** కరీంనగర్ త్రివర్ణవయ్యింది. మువ్వన్నెల పతాకాల రెపరెపలతో మురిసిపోయింది. భారత్ మాతాకీ జై అంటూ.. వేలాది గొంతుకల నినాదాలతో మార్మోగింది. వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్‌లో అధికార యంత్రాంగం నిర్వహించిన ఫ్రీడమ్ రన్ విజయవంతమయ్యింది. జిల్లా కేంద్రంలోని కోర్టు చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుంచి తెలంగాణ చౌరస్తా వద్ద గల ఆర్ట్స్ కళాశాల మైదానం వరకు నిర్వహించిన ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, జిల్లా పరిషత్ చైర్మన్, సిపి, అదనపు కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం గంగుల మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సాధించామని, అహింసా మార్గంలో మహాత్మా గాంధీ దేశానికి స్వాతంత్ర్యం సాధించిన స్ఫూర్తితో అహింసా మార్గంలో తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధించారన్నారు.

2లో..

## నేడు రాఖీ పౌర్ణమి



### ప్రేమ, అప్యాయతల బంధం రాఖీపౌర్ణమి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** సోదరుడు, సోదరీ మధ్య అనుబంధం, ఆప్యాయతలకు ప్రతీక రాఖీపౌర్ణమి. ఆడపిల్లలు ఉన్న ప్రతి ఇంటా ఆ రోజు పండుగ వాతావరణం కనిపిస్తుంది. ప్రేమ, అనుబంధం, సోదర, సోదరీ భావానికి నిదర్శనం రాఖీ పండుగ. ప్రస్తుతం ఈ పండుగను ప్రపంచవ్యాప్తంగా భారతీయులు జరుపుకుంటున్నారు. ఈ రాఖీ పౌర్ణమి రోజున సోదరీమణులు... ఉదయాన్నే లేచి స్నానం చేసి... కొత్తబట్టలు వేసుకుంటారు. పూజ ప్లేట్‌లో.. కొవ్వొత్తులతో డెకరేషన్ చేస్తారు. అందులో రాఖీ, స్వీట్స్ ఉంచుతారు. ముందుగా అన్న నుదుటిపై బొట్టు పెట్టి రాఖీ కడుతూ... అన్న ఆరోగ్యంగా, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుతారు.

2వపేజీలో...

## సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే అంబాసిడర్ ప్రధాన లక్ష్యం

- కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే



**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** సైబర్ నేరాలపై అవగాహన కల్పించి, అందరినీ చైతన్యపరచడమే సైబర్ అంబాసిడర్ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు.

16వ పేజీలో...

## ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ రాహుల్ హెగ్డే

- హార్వెస్ మినిస్టరీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ శిబిరానికి విశేష స్పందన

16లో..



## ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు

మంత్రి గంగుల కమలాకర్

8లో..



# త్రివర్ణమయమైన కరీంనగర్





మొదటి పేజీ తరువాయి

దేశ సమైక్యత, సమగ్రతకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులు కావాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకుంటూ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలన్నారు. ప్రపంచదేశాలు ఈర్షపడేలా మన అభివృద్ధిని చూసి విస్మయం చెందేలా స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను నిర్వహించుకోవడం సంతోషాన్ని కలిగించిందన్నారు. తెలంగాణ సాధనతో బంగారు భవిష్యత్తును భావితరాలకు అందించగలుగుతామని, స్వలాభం కోసం కాకుండా భవిష్యత్తు అభివృద్ధి కొరకు పోరాడి తెలంగాణ సాధనకు కెసిఆర్ కృషి చేసారని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సాధన కోసం కృషి చేసి అసువులుబాసిన వారి త్యాగాలను గుర్తించి వజ్రోత్సవాలలో మొక్కలు నాటడం, తలసేమియా వంటి ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతున్న రోగుల కోసం రక్తదానం చేయాలన్నారు. ఈ నెల 16న ఎక్కడివారక్కడ సామూహిక జాతీయ గీతాలాపన కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ఈ నెల 22 వరకు నిర్వహిస్తే వజ్రోత్సవ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సాధనలో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహం, అహింసా మార్గాలను, సిద్ధాంతాలను, ఆశయాలను నేటి యువతరానికి తెలియజేయడంతో అదే మార్గంలో పయనిద్దామన్నారు. మహాత్మాగాంధీ, బిఆర్ అంబేద్కర్ ఆశయాలను నిజం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. ఫ్రీడం రన్‌లో మధ్య ప్రదేశ్ రాష్ట్రం జబల్పూర్‌కు చెందిన ఇంటర్నేషనల్ శ్యామ్ బ్యాండ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ, సుడా చైర్మన్ జివి రామకృష్ణారావు, పోలీస్ కమిషనర్ వి.సత్యనారాయణ, అదనపు కలెక్టర్లు జివి శ్యాం ప్రసాద్‌లాల్, గరిమా అగర్వాల్, ఇతర ప్రజాప్రతినిధులు, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి, మున్సిపల్ కమిషనర్ సేవా ఇస్లావత్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, కార్పోరేటర్లు, జిల్లా అధికారులు, ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, పలు విద్యాసంస్థల విధ్యార్థులు, నర్సింగ్ విధ్యార్థులు, ఐకెపి, అంగన్వాడీ కార్యకర్తలు, గురుకుల వసతి గృహాల విధ్యార్థులు, యువకులు తదితరులున్నారు.





## ఫ్రీడమ్ రన్‌కు నీరాజనం పట్టిన పురజనులు






**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ:** స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని నాల్గవ రోజు జిల్లాకేంద్రంలోని రైల్వేస్టేషన్ నుంచి బస్టాండ్ వరకు కొనసాగిన ఫ్రీడం రన్‌కు పట్టణ ప్రజలు, అధికారులు ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, మహిళలు, యువత జాతీయ పతాకాలతో మదినిండా జాతీయ సమైక్యతను నింపుకుని జైజై మాత.. భారత్‌మాత.. అంటూ జాతీయ పతాకాలను చేతపుచ్చుకుని ఎగురవేస్తూ జై జవాన్.. జై కిసాన్.. అంటూ నినాదాలతో ఫ్రీడంరన్‌లో పాల్గొనడంతో పట్టణం మారుమోగింది. పట్టణంలోని వీధులన్నీ పోలీసు అధికారులు తమ ఆధీనంలోకి తీసుకుని ట్రాఫిక్‌కు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. పట్టణమంతా పరిశుభ్రంగా తీర్చిదిద్ది రన్‌కు ఎటువంటి ఆటంకాలు కలగకుండా మున్సిపల్ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. జాతీయ సమైక్యత స్ఫూర్తినిస్తున్న కార్యక్రమానికి రైల్వేస్టేషన్ వద్ద జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, డీసీపీ సీతారాం, మున్సిపల్ చైర్మన్ పోకల జమున అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఫ్రీడం రన్‌ను ప్రారంభించారు. కలెక్టర్‌తోపాటు పలువురు ప్రముఖులు, అధికారులు రన్‌లో పాల్గొనిప్రతీ ఒక్కరిలో జాతీయ సమైక్యత స్ఫూర్తిని రగిలించారు. ఈ ఫ్రీడమ్ రన్‌లో జడ్పీసీఈవో విజయలక్ష్మీ, ఆర్డీవో సిహెచ్.మధుమోహన్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు రక్షాబంధన్..!

మొదటి పేజీ తరువాయి

ఆ తర్వాత స్వీట్ తినిపిస్తారు. సోదరులు డబ్బు, గిఫ్టులను.. సోదరీమణులకు ఇస్తారు. రక్షాబంధన్ రోజు భద్రకాలానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందని వేద పండితులు వివరిస్తున్నారు. భద్రకాలంలో రాఖీ కట్టించుకోవడం అశుభం అని స్పష్టం చేస్తున్నారు. రాఖీ కట్టేందుకు శుభముహూర్తం ఉండాలని అందరూ భావిస్తారు. అయితే ఈ శుభ ముహూర్తం ఆగస్టు 11న రాత్రి 8.52 నుంచి 9.12 వరకు ఉంది. అంటే ఈ సమయం మధ్యలో సోదరీమణులు తమ సోదరులకు రాఖీ కట్టవచ్చు. అయితే రాత్రి సమయాన్ని చాలా మంది పట్టించుకోరు. అటు ఆగస్టు 12న కూడా పూర్ణిమ తిథి ఉండటంతో ఆరోజు ఎప్పుడైనా రాఖీ కట్టవచ్చని జ్యోతిష్య నిపుణులు వెల్లడిస్తున్నారు. కాబట్టి రాఖీ పండుగను ఆగస్టు 12న జరుపుకుంటే ఎలాంటి అభ్యంతరాలు ఉండవని స్పష్టం చేస్తున్నారు. రాఖీపండుగ, శ్రావణమాసంలోని శుక్లపక్ష పౌర్ణమి తిథిని శ్రావణపౌర్ణమి, జంధ్యాల పౌర్ణమి, రాఖీపౌర్ణమి అని పిలుస్తారు. అన్న, చెల్లెళ్లు... అక్క తమ్ముళ్లు... ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ రాఖీ పండుగ. తోడబుట్టిన వారు జీవితాంతం తమకు అండగా ఉండాలని, ప్రతీక్షణం రక్షణ కల్పించాలని కోరుతూ ఆడపడుచులు, అన్నతమ్ముళ్లకు రాఖీ కడతారు. సోదరి కట్టిన రక్షాబంధనాన్ని స్వీకరించిన అన్న తానెప్పుడూ చెల్లెలికి రక్షణగా ఉంటానని రక్షాబంధనం ద్వారా తెలియజేస్తారు. అంతటి పండుగను దేశంలో అన్ని మతాల వారు జరుపుకుంటున్నారు. ముఖ్యంగా హిందువులకు ప్రధానమైన పండుగల్లో ఇదీ ఒకటి. దీనికి చారిత్రక ప్రాశస్త్యం ఉండటం వల్ల ఈ రోజుల్లో రక్షాబంధన్‌కి ఎంతో ప్రాధాన్యం ఉంది. ఈ సంవత్సరం ఆగస్ట్ 12న ఈ పండుగను జరుపుకుంటున్నారు. సోదరి, సోదరుడి మధ్య ప్రేమ అనుబంధాల పండుగ అదే రక్షాబంధన్ రాఖీ పౌర్ణమి.

## స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా చేపట్టాలి

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని అదనపు కలెక్టర్ అబ్దుల్‌హమీద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవ వేడులకు ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలన్నారు. ప్రతీశాఖ నుంచి ముగ్గురు ఉద్యోగస్తులను ప్రశంసాపత్రాలు అందచేసేందుకు పేర్లు అందచేయాలన్నారు. స్వాతంత్ర సమరయోధులను సన్మానించుకునేందుకు వేడుకలకు ఆహ్వానించాలన్నారు. కలెక్టర్ కార్యాలయంలో ఉదయం 9.45గంటలకు జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్నందున సిబ్బంది అందరు తప్పనిసరిగా పాల్గొనాలని ఆదేశించారు. అనంతరం స్టేడియంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఉదయం 10.30గంటలకు జాతీయ పతాకం ఎగురవేయడం జరుగుతుందని తెలియచేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రగతిపై ప్రసంగం ఉంటుందని అనంతరం అవార్డుల పంపిణీ కార్యక్రమం ఉంటుందన్నారు. 8సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి సూచించారు. ఆస్తులు పంపిణీ కార్యక్రమంపై సమీక్షిస్తూ జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ, జిల్లా చేనేత జౌళీశాఖ, ఎక్సైజ్ శాఖ జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. జడ్పీ సీఈవో విజయలక్ష్మీ,డీఆర్‌డీఎ పీడీ రాంరెడ్డి, ఆర్డీవో మధుమోహన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను పూర్తి చేయాలి

**- జిల్లా విద్యాధికారి వాసంతి**

**నల్లబెల్లి, ఆగస్టు 11, ప్రభాతవార్త:** మన ఊరు మనబడి మొదటి విడుత కార్యక్రమంలో ఎన్నికైన పాఠశాలల్లో జరుగుతున్న పనుల్లో పెండింగ్‌లో ఉన్న పనులను త్వరిగతిన పూర్తి చేయాలని జిల్లా విద్యాధికారి వాసంతి ఆదేశించారు. మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో గురువారం ఎంపిపి ఉడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన మన ఊరు మనబడి కార్యక్రమంలో ఎంపికైన పాఠశాల పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యాధికారి మాట్లాడుతూ ఇంగ్లీషుమీడియం పాఠశాలల్లో అమలు చేయుట విద్యార్థుల హాజరుశాతాన్ని నమోదు చేయటు, అడ్మీషన్లు పెంచుకోవడం లాంటి అంశాలపై ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలకు విద్యా కమిటీ చైర్మన్లకు ఆమె సూచనలు చేశారు. ఇటీవల శిక్షణ తీసుకున్న ఎస్‌జీటి ఉపాధ్యాయుటు ఈ నెల 17 నుండి అన్ని పాఠశాలల్లో శిక్షణకు సంబంధించిన అంశాలను ప్రారంభించాలని ఆమె పేర్కొన్నారు. పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రాంగణాలలో హరితహారం కార్యక్రమం కొనసాగించి స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆమె సూచించారు. మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ, ఎంపిడివో విజయ్‌కుమార్, డీసీఈబీ సెక్రటరి కృష్ణమూర్తి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపిటిసిలు, ఎస్ఎంసి చైర్మన్లు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రామగిరి పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్

రామగిరి-ప్రభాతవార్త



75వ, భారత స్వతంత్ర దినోత్స వ వేడుకల్లో భాగంగా రామగిరి పోలీస్ స్టేషన్ ఎసై కటికె రవి ప్రసాద్ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమంను జెండా ఊపి గురువారం ప్రారంభించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనిలో గల మంథని జెఎన్టియూ కళాశాల నుంచి రాణి రుద్రమ దేవి క్రీడా ప్రాగణం వరకు యువతి, యువకులతో పాటు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, వివిధ రాజకీయ నాయకులతో కలిసి ఫ్రీడమ్ రన్ కార్యక్రమంను నిర్వహించిన అనతరం ప్రాగణంలో మానవహారంగా ఏర్పాడి భారత: మాతాకీ జై అంటూ నినాదాలు చేసి జాతీయ గీతం ఆలకించారు. అనతరం ఎసై రవి ప్రసాద్ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుల పోరాటల, వారి దేశభక్తిని యువతి, యువకులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తాసీల్దార్ రాంమ్మోహన్, మహిళ ఎసై దివ్య, ఎంపిడిఓ రమేష్, ఎంపిఓ కాటం భాస్కర్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటీసీలు, వివిధ రాజకీయ నాయకులు అధిక సంఖ్యాలో పాల్గోన్నారు.

## భద్రత సిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలి:చీఫ్ సెక్యూరిటీ అధికారి

రామగిరి-ప్రభాతవార్త



సంస్థలోని ఆస్తులను కాపాడటంలో భద్రతసిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని చీఫ్ సెక్యూరిటీ అధికారి జిహెచ్.శశిధర్ రాజ్ గురువారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలో ఆర్జీ3 ఏరియాలో ఆయన గురువారం పర్యాటనకు రాగా ముందుగా ఏపిఎ (ఆర్జీ3 ఇంచార్జ్) జీయం ఎన్వికె.శ్రీనివాస్ను కలిసి పుష్ప గుచ్ఛంమిచ్చి పరిచయం చేసుకున్నారు. అనతరం జీయం ఎన్వికె.శ్రీనివాస్తో కలిసి ఏరియాలోని గనుల్లో పర్యాటించిన ఆయాన అనతరం జీయం కార్యలయంలో సమావేశమై ఏరియాలోని భద్రత వివరాలను అడిగి తెలుసుకున్నా ఆయన మాట్లాడుతూ సంస్థలోని ఆస్తులను కాపాడటంలో భద్రతసిబ్బంది అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. విధుల నిర్వహణ సమయంలో సెక్యూరిటీ గార్డులకు ఎదైన సమస్యలు తలెత్తుతే తమపై అధికారులకు తెలియజేసి నిరతరంగా సంస్థ ఆస్తులను కాపాడటంలో తమ వంతుకృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయన వేంట చీఫ్ ఆఫ్ సెక్యూరిటీ హనుమంతరావు, ఎస్ఓటూ జీయం గుంజపడిగే రఘుపతి, ఏరియా సేఫ్టీ అధికారి వెంకటరమణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఏరియా ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ,డిజియం విలాస్ శ్రీనివాస్ పొద్దార్, చంద్రశేఖర్, తదితర అధికారులున్నారు.

## చికిత్స పొందుతున్న కాంగ్రెస్ నేతకు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



అడవీ శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొనగాని బల్లయ్య స్పైనల్ కార్టు ఆపరేషన్ అయి హన్మకొండలోని రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అడవీ శ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీతారాణి బాలాజీ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## సెక్యూరిటీ విభాగంలో అంతర్గత నియామకాలు చేపట్టాలని విన్నపం

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలంలోని సింగరేణి సంస్థలో ఆర్జీ3 ఏరియాలో పర్యాటనకు వచ్చిన చీఫ్ సెక్యూరిటీ అధికారి జిహెచ్.శశిధర్ రాజ్ను జీయం కమీటి సభ్యులు ఈసంపెల్లి రమేష్ ఆధ్వర్యంలో కలిసి సెక్యూరిటీ విభాగంలో అంతర్గత నియామకాలు చేపట్టాలని గురువారం విన్నవించారు. వివరాల్లోకి వేళ్ళితే గురువారం ఆర్జీ3 ఏరియాలో సందర్శనకు వచ్చిన చీఫ్ సెక్యూరిటీ అధికారి జిహెచ్.శశిధర్ రాజ్ను కలిసిన జీయం కమీటి సభ్యులు ముందుగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనతరం ఆయనకు సెక్యూరిటీ విభాగంలో సిబ్బంది కొరత, సెక్యూరిటీ గార్డులకు పూర్తి స్థాయిలో యూనిఫాంలను అందివ్వాలని, అదే విధంగా చెక్ పోస్టుల ఏర్పాటులో లోపాలపు సవరించాలని, గార్డులకు తదితర సౌకర్యాలను కల్పించాలని తదితర విన్నపాలతో కూడిన వినతిపత్రంను జీయం కమీటి సభ్యులు ఈసంపెల్లి రమేష్ ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఎస్ఓ ఇనుగాల లక్ష్మినారాయణ, జూనియర్ ఇన్స్పెక్టర్ జలీల్ పాషా, చందా శ్రీనివాస్, పులిపాక రాజన్న, సీపతి కుమార్స్వామి, దాసు శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఫ్రీడమ్ రన్లో పాల్గోన్నా జేడ్పి వైస్ చైర్మేన్ సిద్దం వేణు ఎంపిపి

ప్రభాత వార్త ఇల్లంతకుంట

ఇల్లంతకుట మదల్రక్రేంద్రములోని 75వ స్వతంత్ర భారత వజ్రోత్స




వేడుకల్లో భాగంగా ఈ రోజు ఉదయం ఎస్సై మామిడి మహేందర్ ఫ్రీడమ్ రన్ నిర్వహించారు.కేరళ మోడల్ స్కుల్ నుండి విద్యార్డులు ప్రజలు అదికారులు ప్రజాప్రతినిధుల తో జాతీయ జేండాను చేతపట్టుకోని బోలో భారత్ మాతకీ జై అంటూ నినాదలు చేస్తూ బస్టాండ్ వరకు ఫ్రీడం రన్ నిర్వహించారు.ఎస్సై మామిడి మాహేందర్ మాట్లడుతూ జిలా పోలీస్ శాఖ అద్వర్యంలో ఫ్రీడమ్ రన్ నిర్వంచుకోవడం చాల సంతోషంగా ఉందన్నారు ఆరోగ్యవంతులుగా ఉండాలంటే ప్రజలు క్రీడకారులు రోజు వారి జీవితంలో శారీరక శ్రమలు.క్రీడలల్లో భాగస్వామ్యం చెసుకోని ఆరోగ్యంగా ఉండటానికి తప్పనిసరిగా నడవడం వీలైతే కోద్దిదూరం పరుగేత్తడం వల్లన రోగ నిరోదక శక్తిని పెంచుకోవటానికి ఈ ఫీట్ తెలంగాణ ఫ్రీడమ్ రన్ ను ప్రజల అవగాహన కోసం నిర్వహిస్తున్నామని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిర్ ఆదేశాల మేరకు క్రీడల ప్రోత్సా హనికి ప్రభుత్వం పేద్దపీఠ వేసిందన్నారు ఈ కార్యక్రమంలో జేడ్పి వైస్ చైర్మన్ సిద్దం వేణు ఎంపిపి ఊట్కురి వెంకటరమణ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి సంజీవ్ సర్పంచ్ కునబోయినా బాగ్యలక్ష్మి బలరాజు ఎక్స్.ఎంపిపి గుడిసె ఐలయ్య తహశీల్దార్ స్వాతి ఎంపిఓ రాజు ఉప సర్పంచ్ల పోరం మండల అధ్యక్షుడు యండీ సాదుల్ వైద్యాధికారి కట్ట రమేష్ ఏఎస్ఐ మోతిరాం తదితరులు పాల్గోన్నారు

## బిసిఐ ఆధ్వర్యంలో పత్తి రైతులకు అవగాహన

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని సీతంపేట గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట సౌజన్యంతో నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో రైతులకు పత్తి పంటలో తీసుకోవాల్సి న మెలకువలపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా బిసిఐ కాల్వశ్రీరాంపూర్ పియు మెనేజర్ సాయి ప్రకాష్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిపాక నగేష్, క్షేత్ర సహాయకులు యుగేంధర్, రాజశేఖర్, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## బైకును ఢీకొన్న వ్యాను, ఒకరు మృతి

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి రాజీవ్ రహదారి పూర్ణిమ కాంట వద్ద గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాధంలో ఒక విద్యార్థి అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలవ్వగా క్షతగాత్రులను కరీంనగర్ ఆసుపత్రికి పోలీసులు తరలించారు. వివరాల్లోకి వెళితే ఎస్సై ఉపేందర్రావు కథనం మేరకు మల్యాల శివమణి 18,కరీంనగర్ హౌసింగ్ బోర్డ్ కాలనీ, చియాజ్ ఓమ్ 19, హౌసింగ్ బోర్డ్ కాలనీ కరీంనగర్, నాగపురి సంకీర్తు ముగ్గురు బైక్ పై వెళుతుండగా ఎదురుగా వస్తున్న వ్యాను అతివేగంగా వచ్చి ఢీకొనగా సంకీర్త్ అక్కడికక్కడే మృతి చెందాడు. మిగతా ఇద్దరు విద్యార్థులకు తీవ్ర గాయాలు కాగా ఎస్సై ఉపేందర్రావు, పోలీసులు తిరుపతి నాయక్, అశోక్, అంజన్న, రమేష్, తదితరులు హుటాహుటిన క్షతగాత్రులను సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కరీంనగర్కు తరలించారు. సంఘటన జరిగిన ప్రదేశంలో మృతదేహాంతోపాటు క్షతగాత్రుల దగ్గరికి ఎవ్వరూ రాకపోవడంతో పోలీసులే స్వయంగా పోలీసు వాహనంలో తరలించారు. బందువుల పిటీషన్ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన వోరగంటీ ఆనంద్

ప్రభాత వార్త ఇల్లంతకుంట



ఇల్లంతకుట మడలం కందికట్కుర్ గ్రామానికి చెందిన కమలాకర్ రావు అనారోగ్యంతో ఆస్పత్రీలో చికిత్స పోందగా తెలంగోణ రాష్ట్ర ఆహారభద్రత కమీషన్ సభ్యులు వోరగంటీ ఆనంద్ వారికి సీఎం సహాయ నిధి నుండి రూ.47500 రూపాయల చెక్కును అందించారు చెక్కు మంజూరు చేసినందుకు సీఎం కెసీయర్ కు ప్రణాళిక సంఘం ఉపాద్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ వోరగంటి ఆనంద్ కు దన్యవాదలు తేలిపారు ఈ కార్యక్రమంలో తెరాస పార్టీ నాయకులు వోరగంటి యువసేన నాయకులు తదితరులు పాల్గోన్నారు

## మూడవ రోజు కొనసాగిన ఆజాది కా గౌరవ్ పాదయాత్ర

ముత్తారం, ప్రభాతవార్త.



మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఆజాది కా గౌరవ్ పాదయాత్ర మూడవ రోజు గురువారం కొనసాగింది. మండలంలోని పారుపల్లి, సాలగు ల్లపల్లి, సర్వారం, కాసిపల్లె, లక్కారం, మైదం బండ గ్రామాల్లో పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తిని నింపడమే కాంగ్రెస్ ఆజాది కా గౌరవ్ పాదయాత్ర లక్ష్యమని అన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ దేశంలోనూ, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకు వచ్చేలా కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని పిలుపునిచ్చారు. పాదయాత్రలో ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, మైనారిటీ సెల్ మండల ఉపాధ్యక్షులు వాజీద్ పాషా, ముత్తారం సర్పంచ్ తూటి రజిత రఫీ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బియ్యాని శివ కుమార్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఎడవేన సంపత్, మాజీ సర్పంచ్ చొప్పరి సంపత్, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, మైదంబండ గ్రామ అధ్యక్షులు బూడిద శ్రీనివాస్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గసిగంటి సాగర్, కోల విజయ్, వార్డు సభ్యులు బియ్యాని మహేందర్, పందుల భాస్కర్, ఎర్రం సంతోష్, బియ్యాని రాజేందర్, కలవేన కుమార్, శంకర్, దార శంకర్, ఎర్రం నర్సయ్య, కండె శేఖర్, కొంక విష్ణు, పొన్నం సురేష్, పందుల ఓదెలు, ఎర్రం రాములున్నారు.

## పొరపాటు కాదు, ఆ సంఘానికి అదో అలవాటు

### - చీదరించుకుంటున్న కార్మికులు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి సంస్థలో పేరెన్నిక గల కార్మిక సంఘం మహిళలను వేధించడంలో, అరాచకాలు, అఘాయిత్యాలు చేయడంలో ముందుంటుంది. ఇటీవల ఆర్జీ 1 వర్క్‌షాప్‌లో జరిగిన ఒక బాధితురాలి ఘటన మరిచిపోక ముందే... మరో రెండు, మూడు సంఘటనలు వెలుగులోకి వచ్చిన తాజాగా మరో నాయకునిపై దాడి జరిగి దేహశుద్ధి చేసిన సంఘటన బుధవారం నాడు స్థానిక తిలక్ నగర్‌లో చోటు చేసుకుంది. అధికార సంఘానికి చెందిన ఒక ఫిట్ స్థాయి లెవల్ నాయకుడు ఓ మహిళను వేధించడం నిరంతరం జరుగుతుంది. ఈ విషయమై పలు మార్లు పంచాయితీ పెట్టిన నాయకునిలో మార్పు రాకపోవడంతో స్వయంగా దాడికి పాల్పడినట్లు తెలిసింది. దాడి చేయడంతోపాటు సెల్‌ఫోన్ కూడా తీసుకుపోయి కరీంనగర్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సదరు బాధితురాలు కరీంనగర్ కమీషనరేట్ పరిధి కేశవపట్నం మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళ కావడంతో అక్కడ ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. సింగరేణి 7ఎల్ఇపికి చెందిన టిబిజికెఎస్ కార్మిక నాయకుడు తన ఇంటి సమీపంలోని మహిళను వేధిస్తూ కొన్ని సందర్భాల్లో కాలనీవాసులు చెప్పినా గానీ అలాగే వేధిస్తున్నట్లు తెలుస్తోంది. సదరు నాయకుడు మహిళలను వేధించడంతోపాటు పైరవీలు చేస్తూ కొందరు కార్మికుల నుంచి డబ్బులు తీసుకున్నట్లు పలు ఆరోపణలున్నాయి. ఇది ఇలా ఉండగా టిబిజికెఎస్‌లో ఇలాంటి అఘాయిత్యాలు జరగడం ఆ సంఘం నాయకత్వం తీవ్రంగా పరిగణిస్తుంది. ఇప్పటికే ఒక నాయకున్ని బహిష్కరించిన విషయం పాఠకులకు విధితమే. మరి ఈ నాయకునిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారని కార్మిక నాయకులు, కార్మిక వర్గం ఎదురు చూస్తుంది.

## 18వ రోజుకు చేరిన విఆర్ఎల నిరవధిక సమ్మె

ముత్తారం, ప్రభాతవార్త.



హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ముత్తారం మండల విఆర్ఎలు చేపట్టిన సమ్మె 18వ రోజు గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా సమ్మె శిబిరంలో అధ్యక్షులు శివ కుమార్, ప్రధాన కార్యదర్శి కూరాకుల రాజు, ప్రచార కార్యదర్శి కెంగర్ల శివ కుమార్, కోషాధికారి గుజ్జుల శ్రీధర్, జిల్లా కో కన్వీనర్ అంజయ్య కూర్చొన్నారు. కాగా లైసెన్స్ సర్వేయర్ అమ్ము ఓదెలు సమ్మె శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలిపి మద్దతు ప్రకటించారు. అసెంబ్లీ సాక్షిగా సిఎం కెసిఆర్ విఆర్ఎలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు విఆర్ఎలు చేపట్టే ఆందోళనకు మద్ధతు ఉంటుందని తెలిపారు.

## ఎబివిపి ఆద్వర్యంలో తిరంగా ర్యాలీ

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ చొప్పదండి నగరశాఖ ఆద్వర్యంలో ఆజాదీక అమృత్ మహోత్సవంలో బాగంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎబివిపి పూర్వ రాష్ట్ర ఉపాధ్యాక్షులు కరీంనగర్ జిల్లా ప్రముఖ్ రాచకొండ గిరిబాబు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్బంలో ఎందరో త్యాగధనులు అనేక సంవత్సరాలు పోరాటం చేసిన తర్వాత భారతదేశానికి 15 ఆగస్టు 1947న స్వాతంత్ర్యం వచ్చిందని, సుమారు 200 ఏళ్లకు పైగా బ్రిటిష్ పాలనలో భారతదేశం చాలా కోల్పోయిందని అన్నారు. చరిత్రలో ఎంతో గొప్పప్రాముఖ్యత కలిగిన భారత్ వాస్తవంలో మాత్రం చాలా వెనుకబాటుకు గురైందని, బ్రిటిష్ సామ్రాజ్యధి నేతలు మనదేశాన్ని, సర్వం దోచుకున్నారని అన్నారు. అందినకాడికి ఎత్తుకెళ్లారని అయినప్పటికి మనవాళ్లు ఏ మాత్రం కుంగిపోలేదని స్వాతంత్ర్యానంతరం దేశాన్ని ఉన్నతస్థాయిలో నిలబెట్టేందుకు తీవ్రంగా శ్రమించారని అన్నారు. మెట్టు మెట్టు ఎక్కుతూ ప్రపంచ దేశాల్లో అగ్రగామిగా నిలిపారని అన్నారు.ఎంతో ముఖ్యమని యువత అందరూ స్వాతంత్ర్య అమరవీరులను స్మరించుకోవాలని దేశం పట్ల బాధ్యతతో ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగర అద్యక్షులు ఓరుగంటి విష్ణువర్ధన్, విభాగ్ ఎస్ఎఫ్ఎస్ కన్వీనర్ ఎండి అసిఫ్, నగర సంయుక్త కార్యదర్శి రాజు, సాయి. అజయ్, ఫయాజ్, కుమార్, ఉపేందర్, రసూల్, ఆదర్శ్, శ్రీకర్, జగదీష్, శ్రీనివాస్, విద్యార్థిని విద్యార్థులు, తదితరులు, పాల్గోన్నారు.

# స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం అందరి బాధ్యత

ధర్మపురి, ప్రభాతవార్త :



భారతదేశ ప్రజలందరం ప్రస్తుతం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఉన్నామంటే ఎంతోమంది స్వాతంత్ర ఉద్యమకారులు తమ ప్రాణాలు త్యాగం చేశారని, స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొనడం భారతీయులందరి బాధ్యత అని స్థానిక సిఐ కోటేశ్వర్, తహ సీల్దార్ వెంకటేష్ అన్నారు. స్వతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో అన్నిశాఖల అధికారుల సహకారంతో స్థానికంగా 2కే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 2 కే రన్ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, అధికారులు, వివిధ పార్టీల ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొని స్థానిక నంది విగ్రహం నుండి పోలీస్ స్టేషన్ ముందు నుండి వివేకానంద విగ్రహం, అంబేద్కర్ విగ్రహం నుండి తిరిగి నంది విగ్రహం వరకు నిర్వహించారు. 2కే రన్ నిర్వహించిన అనంతరం నంది విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన వేదికపై వారు మాట్లాడుతూ కార్యక్రమానికి ఉత్సాహంగా అధిక సంఖ్యలో పాల్గొనడం అభినంద నీయమన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారత స్వతంత్ర వజ్రోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహిస్తున్నారని ప్రతీ గ్రామంలో ప్రతి ఇంటా జాతీయ జెండా ఎగరాలని పేర్కొన్నారు. ఎందరో త్యాగమూర్తుల త్యాగమే భారతదేశానికి స్వాతంత్ర్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ సంగి సత్తెమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు బత్తిని అరుణ, ఏఎంసి చైర్మన్ అయ్యోరి రాజేష్, దేవస్థానం అభివృద్ది కమిటీ చైర్మన్ ఇందారపు రామన్న, ఎస్ఐ కిరణ్ కుమార్, స్థానిక వైద్యాధికారి శ్రీనివాస్, ఎల్ఐసి బ్రాంచి మేనేజర్ రాంకిషన్, ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, యూనియన్ బ్యాంకు మేనేజర్ రవితేజ, కౌన్సిలర్లు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాస్ట్రో జూనియర్ కళాశాల స్వాగతోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని కటుకం సంగయ్య పంక్షన్ హాల్‌లో మాస్ట్రో జూనియర్ కళాశాల స్వాగతోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కళాశాల ద్వితీయ సంవత్సర విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్ కీలక దశయని, ప్రతి ఒక్క విద్యార్థినీ కష్టపడి చదివి మంచి స్థాయికి వెళ్లాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక, సినీ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలు ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్స్ టి.సత్యనారాయణ, బండి మహదేవ్, చౌకి రమేష్, ఎం.ఎ.బారీ, దీపక్, వెంకటేష్, టివి.సిద్ధార్థ, కళాశాల ఉపన్యాసక బృందం తదితరులు పాల్గొన్నారు.

## న్యూట్రిషన్ కిట్‌ల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని బడికి వెళ్లని వికలాంగ కిశోర బాలికలకు మున్సిపల్ చైర్మెన్ అన్న ం లావణ్యఅనీల్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్‌లను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వికలాంగ కిశోర బాలికలకు న్యూట్రిషన్ కిట్ అందించామని, ఈ కిట్‌లో పది కిలోల గోధుమాలు, నెయ్యి, జ్యూట్ బ్యాగ్‌లు ఉంటాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ తిరుమలదేవి, సూపర్‌వైజర్ ్ హేమలత, ప్రేమలత, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్‌శాఖ ఆద్వర్యంలో 2కె రన్

కొడిమ్యాల ప్రభాతవార్త:

స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా కొడిమ్యాల పోలీస్‌శాఖ ఆద్వర్యంలో బస్టాండు నుండి చెప్యాల ఎక్స్‌రోడ్ వరకు ఫ్రీడం 2కె రన్ నిర్వహించారు. ఈ 2కె రన్ లో పాల్గోన్న వారిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల పోలీస్‌శాఖ సిబ్బంది, వివిధ మండల శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు యువకులు ఉత్సహంగా పాల్గోన్నారు.

## విద్యార్థులకు నోటు పుస్తకాల అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



ఆజాదీకాగా అమృత్ మహోత్సవ్ ఉత్సవాల్లో భాగంగా అమెరికాలోని డెల్‌నార్టె ఉన్నత పాఠశాల కాలిఫోర్నియాలో చదువుతున్న ఆరుగురు భారతీయ విద్యార్థుల ఔధార్యంతో స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలోని 6వ తరగతి విద్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. ఆర్ఈఏసీహెచ్ విద్యార్థులు నక్షత్ర, శరణ్య, కేలిబహ, అష్టవేళి, గహేర్ బబ్బర్, సాదికకారిలు సుమారు రూ. 10వేల విలువగల నోటుబుక్స్, పెన్నులు, వంటి స్టేషనరీని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గడెల భూపతి, ఉపాధ్యాయులు చంద, నాగరాజులచే అందజేశారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మేడిపల్లి, ప్రభాతవార్త



మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన మేదిని లక్ష్మణ్ (55)అనే వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఎస్సై వివరాల ప్రకారం లక్ష్మణ్ టీవీఎస్ ఎక్సెల్ వాహనంపై వస్తుండగా వాసుదేవ రైస్‌మిల్ సమీపంలో మూలమలుపు వద్ద తూము సాయిచంద్ అనే వ్యక్తి యువకుడు ద్విచక్రవాహనంపై అతివేగంగా వచ్చి ఢీకొనగా, తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతుని భార్య జల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున ్నట్లు ఎస్సై వివరించారు.

## పాదయాత్రకు మద్దతు తెలిపిన గౌడ సంఘం నాయకులు

కొడిమ్యాల ప్రభాతవార్త:



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా ప్రజాస్వామ్య పరి రక్షణ, కాంగ్రెస్‌పార్టీ పునర్వై భవానికై కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ చెపట్టిన పాదయాత్ర సిరిసిల్లకు చేరుకోగా కొడిమ్యాల మండలం నాచుపల్లి గౌడ సంఘం నాయకులు కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ డైరెక్టర్ గాజుల శంకర్ గౌడ్ ఆద్వర్యంలో పొన్నం ప్రభాకర్ ను కలిసి మద్దతు తెలిపి పాదయాత్రలో పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు మురళి, హన్మండ్లు, వెంకటి, రాంగోపాల్, లక్ష్మిపతి, సురేందర్, గంగారం, రమేష్, అంజయ్య, సాయిలు, గుండయ్య, ఎల్లయ్య, శ్రీనివాస్, విక్రమ్, వినయ్ తదితరులు పాల్గోన్నారు

# డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు



మెట్‌పల్లి - ప్రభాతవార్త :

పట్టణంలోని ఆర్డీఒ కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ కార్యాలయంల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య భారత వ జ్రోత్సవాల్లో భాగంగా ఉదయం 6గం.లకు పోలీస్ స్టేషన్ నుండి బస్ డిపో వరకు 2కె రన్ గురువారం నిర్వహించారు. ఇట్టి 2కె రన్‌లో అధికారులు, విద్యార్థులు, లయన్స్‌క్లబ్ సభ్యులు, పట్టణ, మండల ప్రజలు, నాయకులు, వివిధ సేవా సంస్థల సభ్యులు పాల్గొనగా ఆర్డీఒ జెండా ఊపి 2కె రన్‌ను ప్రారంభించారు. కాగా గెలుపొందిన ఐదుగురు విద్యార్థులకు ఆర్డీఒ, పలువురు ఉన్నతాధికారులు బహుమతులను మార్కెట్ యార్డు ఆవరణలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి జెండాల పంపిణీ జరుగుతుందని, పట్టణ ప్రజలు వారి వారి ఇండ్లపై జాతీయ జెండాను ఎగురవేసి భారత జాతి గౌరవ, కీర్తి ప్రతిష్టల్లో పాలు పంచుకోవాలనికోరారు. అలాగే ఇట్టి వజ్రోత్సవాల కార్యక్రమాలు విజయవంతం చేయాలని మున్సిపల్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఒ వినోద్‌కుమార్, తహసీల్దార్ సత్యనారాయణ, డిఎస్పి రవీంధర్, సిఐ శ్రీనివాస్, కమీషనర్ సమ్మయ్య, ఎస్సై సదాకర్, ఎంపిపి మారు సాయిరెడ్డి, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్ రావు, అదికారులు వెంకటలక్ష్మి, డీఈ రాజ్‌కుమార్, ఏఈ అరుణ్‌కుమార్, శానిటేషన్ ఆర్పీలు, కౌన్సిలర్‌లు, సర్పంచ్‌లు, ఉప సర్పచర్‌లు, ఎంపిటిసిలు, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ కళాశాలలో...**

స్వతంత్ర్య భారత వజ్రోత్సవ ద్విసప్తాహ ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్ ఆహ్వానం మేరకు మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, చైర్‌పర్సన్ చంద్రశేఖర్‌రావులు కళాశాలకు గురువారం విచ్చేసి చైర్‌పర్సన్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం చైర్‌పర్సన్, వైస్‌చైర్మెన్, ప్రిన్సిపాల్‌తో కలిసి పలు రకాల 75మొక్కలను కళాశాల ఆవరణలో నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి 75సం.లు గడిచిన సందర్భంగా దేశ ప్రజలందరూ ఆనందోత్సహాలతో వజ్రోత్సవ ద్విసప్తాహ ఉత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారాన్నారు. ప్రతి ఒక్కరు జాతీయ భావం కల్గి ఉండాలని దేశ ప్రగతి యువతపైనే ఆధారపడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధ్యాపకులు శ్రీనివాస్, జగపతి, మహేశ్వరి, జగన్మోహన్, కిరణ్, ప్రతిభ, ఝాన్సీ, మంజుల, గణేష్, నవీన్, నాగేశ్వరాచారి, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

గంభీరావుపేట, ప్రభాతవార్త :

హర్ గర్ కా తిరంగ్ యాత్రలో భాగంగా గంభీరావుపేట బారతీయ జనతా పార్టీ మండలశాఖ ఆధ్వర్యంలో జాతీయ పతాకాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. మాజీ శాసన సభ్యులు కటకం మృత్యుంజయం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై బైక్ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, మండల అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, జిల్లా ఓబిసి కార్యదర్శి మెకార్తి శ్రీనివాస్, జిల్లా యువమోర్చా కార్యదర్శి అరవింద్‌గౌడ్, ఓబిసి మండల అద్యక్షులు మురళిగౌడ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో దూకి వివాహిత ఆత్మహత్య

గంభీరావుపేట, ప్రభాతవార్త :



చెరువులో దూకి ఓ వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన గంభీరావుపేట మండల కేంద్రంలో చోటుచేసుకుంది. మండల కేంద్రానికి చెందిన సాయబ్‌గారి రేణుక(40) మండల కేంద్రంలో హోటల్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషించేది. రేణుక భర్త ధర్మగౌడ్‌కు గత 3 సంవత్సరాల క్రితం ఎడమకాలు తొలగించడంతో ఇంటివద్దనే ఉంటున్నాడు. గత సంవత్సరం క్రితం ఆమె కుమార్తె మండల కేంద్రానికి చెందిన యువకుడిని వివాహం చేసుకున్నది. ఇంట్లో ఆర్థిక పరిస్థితులు, కుమార్తె పెళ్లి గురించి తరచూ ఆలోచిస్తుండేదని ఈ క్రమంలో మనస్తాపం చెంది నమాజ్ చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు మృతురాలి భర్త ధర్మగౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ముందస్తు రాఖీ పౌర్ణమి వేడుకలు

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మండలంలోని చిట్టాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో రాఖీ పౌర్ణమిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఖీ పండగ విశిష్టత గురించి వివరించి అన్నాచెల్లెల్ల అనుబంధానికి రాఖీ పౌర్ణమి నిలస్తుందని ప్రజలందరిలో సోదర సోదరి భావాన్ని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ఇట్టి పండగ నిర్వహిస్తున్నామని నీకు నేను రక్ష-నీవు నాకు రక్ష మనమందరం దేశానికి రక్ష అంటూ నినాదాన్ని ఇస్తూ విద్యార్థులకు దేశభక్తి పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీనివాస్, సామాజిక వేత్త విష్ణువర్ధన్‌రాజు, మట్ట సంజీవ్, నాగార్జున, రాము, నాగ, శ్రీనివాస్,కొండ గణేష్, వినిత్, తదితరులు పాల్గొన్నారు.

## దుబాయ్ అలాయిబలాయ్ పోస్టర్ ఆవిష్కరించిన బిఎస్పి జిల్లా అధ్యక్షుడు

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



దుబాయ్‌లో జరగబోయే అలయ్‌బలాయ్ పోస్టర్లను బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది పుప్పాల లింబాద్రి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 14న బహుజన గల్ఫ్ కార్మికుల ఐక్యవేదిక దుబాయ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గల్ఫ్ కార్మికులతో ఆత్మీయ ఆలైబలై కార్యక్రమానికి బిఎస్పి రాష్ట్ర అధ్యక్షుడు డా.ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్, ఐపిఎస్ విఆర్ఎస్‌లు పాల్గొంటారాని తెలిపారు. ఇప్పటిదాకా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గల్ఫ్‌లో ఉన్నటువంటి కార్మికులకొరకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటిదాకా గల్ఫ్‌లో ఉన్నటువంటి కార్మికుల సమస్యల గురించి పట్టించుకోకపోవడం విచారకరమని ఆవేదన వెలిబుచ్చారు. జగిత్యాల జిల్లాకు చెందిన దుబాయ్‌లో ఉన్నటువంటి కార్మికులు,మేధావులు పాల్గొని అలైబలై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు కోలారాములు, ప్రకాష్, గోరుమంతుల ప్రభాకర్, బత్తుల లక్ష్మణ్, మారంపల్లి శ్రీధర్, బోడ ప్రశాంత్, బర్ల బద్రి, పాషా రమేష్, భీమన్న, నర్సయ్య, మారంపల్లి రాజేష్‌లు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇంటింటా జెండాల పంపిణీ

చందుర్తి, ప్రభాతవార్త :



చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో ఇంటింటికి జెండాలను గురువారం పంపిణీ చేశారు. 75వ స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని జెండాలను పంపిణీ చేసినట్లు సర్పంచ్ దుమ్ము అంజయ్య తెలిపారు. అనంతరం జాతీయ జెండాలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దుమ్ము అంజయ్య, ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, నాయకులు ప్రసాద్, బత్తుల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి

### -ఎంపిపి మారు సాయిరెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ముఖ్యమంత్రి కెసిఆర్ వికలాంగుల సంక్షేమానికి పథకాలను అమలు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్నారాని ఎంపిపి మారు సాయిరెడ్డి తెలిపారు. గురువారం మండలం లోని వెల్లుల్ల గ్రామంలో ప్రభుత్వం వికలాంగులకు ఉచితంగా అందిస్తున్న పౌష్టికాహారంను ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సిడిపిఒ తిరుమల దేవితో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వికలాంగుల కోసం అందిస్తున్న పౌష్టికాహారంను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సువర్ణ, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సన్మానం

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ రాష్ట్ర అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్‌ను పట్టణానికి చెందిన జిల్లా కెమిస్ట్రి అండ్ డ్రగ్గిస్ట్ ఉపాధ్యక్షుడు బెజ్జారపు శ్రీనివాస్ గురువారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నర్సయ్య, శంకర్, నరహరి, తదితరులు పాల్గొన్నారు.

## చందుర్తిలో ఫ్రీడమ్ ర్యాలీ

చందుర్తి, ప్రభాతవార్త :



భారత స్వతంత్ర 75వ వజ్రోత్సవ వేడుకలను పురస్కరించుకొని చందుర్తి మండల కేంద్రంలో గురువారం ఫ్రీడమ్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాలతో తెలంగాణ చౌరస్తా నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, ఉప తహసీల్దార్ గోపాల్, ఎంపిడివో రవీందర్, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, వైస్ ఎంపీపీ అబ్రహం, సర్పంచులు రాపల్లి గంగాధర్, చిలుక అంజిబాబు, లక్ష్మీనారాయణ, దుమ్ము అంజయ్య, నాయకులు బత్తుల కమలాకర్, సిరికొండ శ్రీనివాస్, మార్త సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరాటే విద్యార్థులకు, మాస్టర్లకు డిఎస్పి సన్మానం

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ఇటీవల హైదరాబాద్‌లోని మేడ్చల్ సుమంగలి గార్డెన్స్‌లో కియో జపాన్ కరాటే అసోసియేషన్ ఛీఫ్ ఆర్గనైజర్ సాయికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో పట్టణ కేంద్రానికి చెందిన జెకెఎఐ షోటోకాన్ కరాటే అసోసియేషన్ నుండి 56 మంది విద్యార్థులు పాల్గొనగా ప్రథమ స్థానంలో 9మంది విద్యార్థులు బంగారు పతకాలు, ద్వితీయ స్థానంలో 12 మంది, తృతీయ స్థానంలో 11మంది నిలిచారు. ఈ సందర్భంగా వారిని మెట్‌పల్లి డిఎస్పి కార్యాలయంలో డిఎ, సిఐలు అభినందించి సన్మానించారు. విద్యార్థుల గెలుపునకు కృషి చేసిన కరాటే మాస్టర్లు ప్రవీణ్‌కుమార్, వంశీనాయుడులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర చరిత్రను కేంద్ర ప్రభుత్వం మరుగున పెడుతుంది

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>

దేశ స్వాతంత్ర కోసం ఎంతో మంది కాంగ్రెస్ నాయకుల త్యాగలను ప్రభుత్వం విస్మరిస్తు చరిత్రను మరుగన పెడుతుందని కాంగ్రెస్ పార్టీ మాజి ఎంపి పొన్నం ప్రభాకర్ అన్నారు. గురువారం 3వరోజుకు పాదయాత్ర సిరిసిల్లకు చేరుకుంది. ఈ సందర్భంగా అంబేద్కర్ చౌరస్తాలో మాజి ఎంపి మాట్లాడుతూ ఏఐసిసి పిలుపు మేరకు 75వ స్వాతంత్ర్య చరిత్రను ఎంతో మంది నాయకుల త్యాగలకు నివాళ్లు అర్పిస్తుంచుకోవడం జరుగుతుందని అన్నారు. పాదయాత్రలో బిపి వైద్య పరిక్షలు నిర్వహించారు. జవహర్‌లాల్ నెహ్రు పంచవర్ష ప్రణాళికను, అభివృద్ధి కార్యక్రమాలతోనే భారతదేశం అభివృద్ధి జరిగుతుందని అన్నారు. ఇందిరాగాంధి పెదరిక నిర్మూలన, దళితులకు భూములు, బ్యాంకుల జాతీయకరణ వంటి సంస్కరణలు అమలు చేయడం జరిగిందన్నారు. మోడి ప్రభుత్వం కార్పోరేట్ సంస్థల అభివృద్ధి కోరకే సంస్కరణ అమలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రాజీవ్ గాంధి సాంకేతిక విప్లవం



తీసుకవచ్చారని తెలిపారు. మన్మోసింగ్ అర్ధిక సంస్కరణతో దేశం ముందుకు పొవడం జరుగుతుందని అన్నారు. మోడి ప్రభుత్వంలో పెట్రోల్, డిజిల్, సిలిండర్ ధరలు పెంచి సామ్యనుడు బ్రతకడం కష్టంగా మరిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం 57సంవత్సర వారికి పించన్లు, నిరుద్యోగ భృతి, ఉద్యోగ అవకాశలు అన్నింటిని విస్మరించి ఒదని అన్నారు. సిరిసిల్ల ఎమ్మేల్యే టూరి స్టుగా వస్తున్నాడని అరోపించారు. సిరిసిల్ల పర్యటనకు ప్రతి పక్షనాయకులను అరెస్టు చేయడం జరుగు తుందని అన్నారు. అసాములకు క్రింది స్థాయి వారికి ఎలాంటి లాభం చేకురడం లేదని అన్నారు. తెలంగాణకు బిజేపి ప్రభుత్వం అభివృద్ది చేయడం లేదని అన్నారు. దేశంకోసం దర్మం కోసం అంటు తప్ప ఎలాంటి అబివృద్ధి చేయడం లేదని అరోపించారు. ముంపు గ్రామల సమస్యలు, విఆర్ఎల సమస్యలు ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. పార్ల మెంటు నియోజకవర్గంలో 7లోక్‌సభ స్థానాలు 140కిలో మిటర్ల పాద యాత్రలో దేశ చరిత్రను గుర్తుచేసుకుంటు, వారి త్యాగలకు నివాళ్ల ఆర్పించు కొవడం జరుగు తుందని అన్నారు. ప్రజల ప్రభుత్వంపై ఉద్యమం చేయడం జరుగు తుందని అన్నారు. సాయంత్రం అగ్రహారం వరకు చేరుకుంటుందని తెలిపారు. ఈ కారక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగుల సత్యానారయణ, కవ్వంపల్లి సత్యానారయణ, అది శ్రీనివాస్, సంగీతం శ్రీనివాస్, శ్రీనాథ్, జలగం ప్రవిణ్, వెంకటస్వామి, ఎస్‌సెల్ అధ్యక్షుడు ఆకునూరి బాల్‌రాజు, బ్లాక్ అధ్యక్షుడు సూర దేవరాజ్, పాల్గొన్నారు.

## పెగడపల్లి పోలీసుల అధ్వర్యంలో ఫ్రీడం రన్

<u>పెగడపల్లి - ప్రభాతవార్త :</u>



స్వాతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం మండల కేంద్రంలో పెగడపల్లి ఎస్ఐ కొక్కుల శ్వేత అధ్వర్యంలో ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని జెండా ఊపి జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ రావు ప్రారంభించారు. పోలీస్ స్టేషన్ చౌరస్తా నుండి వెంగళాయిపేట బోరు వరకు ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫ్రీడం రన్‌లో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కాసుగంటి రాజేంధర్ వారు, వైస్ ఎంపీపీ గాజుల గంగాధర్, తహసీల్దార్ కృష్ణచైతన్య, ఎంపిడివో పుల్లయ్య, సర్పంచ్‌లు కోరుకంటి రాజేశ్వర్ రావు, ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, గాజుల రాకేష్, జిట్టబోయిన కొండయ్య, నాయకులు లోక మల్లారెడ్డి, సాయిని రవి, ఇనుగండ్ల మోహన్ రెడ్డి, మాదారపు కర్ణాకర్ రావు, అజిమేరా తిరుపతి నాయక్, చిందం తిరుపతి, ఇరుగురాల అజేయ్, రాజు అంజనేయులు, నాగుల రాజేశేఖర్ గౌడ్, షేక్‌షఖీల్ పాల్గొన్నారు.

## ఘనంగా తీజ్ వేడుకలు

<u>వీర్నపల్లి ప్రభాతవార్త :</u>



బంజరుల అరాధ్య దైవమైన జగదంబ ఆలయం వద్ద తీజు ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించారు. గిరిజన సంప్రదాయ ప్రకారం అమ్మవారి అలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆడబిడ్డలు గిరిజన మహిళలు యువతులు బంజారా పాటలకు నృత్యాలు చేశారు. వేడుకల్లో ఎస్ఐ అపూర్వ రెడ్డి హజరయ్యి ప్రత్యేక పూజలు నిర్వహించి త్రివిజలను నెత్తిన ఎత్తుకున్నారు. ఈ సందర్భంగా బిజేపి మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి ఎస్ఐకి శాలవతో సత్కారించారు. ఈ కార్యక్రమంలో గిరిజన పూజరులు నిర్వహించుకున్న యువతులు గ్రామ సర్పంచి నందగిరి లింగం తదితరులు పాల్గొన్నారు.

## మండల ఫీల్డ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపఠానికి పాలాభిషేకం

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>



మానకొండూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండలంలోని వివిధ గ్రామాల ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆధ్వర్యంలో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపఠానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ అసిస్టెంట్ల జిల్లా అధ్యక్షుడు పత్యం యాదగిరి, మండల అధ్యక్షులు కుకుల పోచాలు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసీఆర్ ఫీల్డ్ అసిస్టెంట్లను మళ్లీ యధావిధిగా విధుల్లోకి తసుకున్నందుకు అందరి పక్షాన కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మండల ఎంపీడీవో దివ్య దర్శన్ రావు కు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు మళ్ళీ ఉద్యోగంలో చేరుతున్నట్లు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సయ్యద్ అంకుష్, మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎలకపల్లి రమేష్, వీర్ల వెంకటేష్, నాయకయ్య, మల్లం అనిల్, కాల్వ రామస్వామి, గడమల్ల ధర్మేందర్, చల్ల సంపత్, బొమ్మ కంటి మొండయ్య, బండి స్వప్న కలవేని భాగ్యలక్ష్మీ, తాళ్ల సునీత, పంజాల రాజామణి, రుద్రవరం కొండయ్య, గాలిపల్లి పరవురాములు, తిరుపతి, రాపెల్లి శ్రీనివాస్, రాజయ్యలు పాల్గొన్నారు.

## బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

### -బీజేవైఎం జిల్లా కార్యదర్శి తిప్పర్తి నికేష్

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>



మానకొండూర్, ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో బీజేపీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించే బైక్ ర్యాలీ కార్యక్రమం విజయవంతం చేయాలని బీజేవైఎం జిల్లా కార్యదర్శి తిప్పర్తి నికేష్, బీజేపీ మానకొండూర్ నియోజకవర్గం ఇన్చార్జ్ గడ్డం నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆజాధీ కా అమృత్ మహోత్సవ జిల్లా కన్వీనర్ తిప్పర్తి నికేష్ మాట్లాడుతూ శనివారం ఉదయం మానకొండూర్ పోలీస్ స్టేషన్ వద్ద నుండి బైక్ ర్యాలీ ప్రారంభమై, అలుగునూర్ చౌరస్తా వరకు కొనసాగుతుందన్నారు. మానకొండూరు నియోజకవర్గంలోని జిల్లా, మండల నాయకులు, బీజేవైఎం కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కర్యాక్రమంలో జిల్లా కార్యదర్శి రంగు భాస్కరాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు అప్పని తిరుపతి, లక్ష్మణచారి, బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్వ చిరంజీవి, రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పొన్నాకుల శ్రీనివాస్, సంపత్, కోశాధికారి మీసా రమణయ్య, బీజేవైఎం మండల అధ్యక్షులు బాషబోయిన ప్రదీప్, కూన మహేష్, గడ్డం అరుణ్, ఓబీసీ మోర్చ మండలాధ్యక్షులు మార్కొండ రమేష్ పటేల్ పాల్గొన్నారు.

## బిసి స్టడి సర్కిల్‌లో స్టడి మెటిరియల్ పంపిణి

<u>సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :</u>

బిసి స్టడి సర్కిల్‌లో గ్రూప్ 1, 2, 3 పరిక్షకు సిద్దం అయ్యే విద్యార్ధులకు



ఉచిత పుస్తకాలను మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం బిసి విద్యార్ధులకు బిసి స్టడి సర్కిల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సర్కిల్ ద్వారా గ్రూప్ 1, 2, 3, డిఎసి గురుకుల టిచర్ పరిక్ష రాసే వారి కోసం ఉచిత శిక్షణతో పాటు వివేకనంద ఫౌండేషన్ చైర్మన్ గోషికొండ శ్రీనివాస్ 20వేల ఉచిత పుస్తకాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గెంట్యాల శ్రీనివాస్, బిసి స్టడి సర్కిల్ డైరెక్టర్ జెల్ల వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో సుడా చైర్మన్ జీవీఆర్

<u>మానకొండూర్, ప్రభాతవార్త :</u>



మానకొండూర్ మండలంలోని దేంపల్లి, అన్నారం, మానకొండూర్ గ్రామాలలో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో కరీంనగర్ సుఢా చైర్మన్ జీవీ రామకృష్ణారావు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ వావాహ వేడుకలలో జెడ్పిటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ దొడ్డ పృథ్వీరాజ్, బోట్ల కిషన్, ఉప సర్పంచ్ నెల్లి మురళి, టీఆర్ఎస్ పార్టీ నాయకులు పిట్టల మదు, పురం అనిల్, మర్రి కొండయ్య, అట్ల గట్టయ్య, రమేష్, ఉండింటి శ్యామ్సన్, గుర్రం కిరణ్, నెల్లి శంకర్, దండు రాములు, కొమ్ము రవి లు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా రాఖీ పండుగ సంబరాలు

<u>గంగాధర, ప్రభాతవార్త...</u>



గంగాధర మండంలోని పాఠశాలల్లో రాఖీ పండుగను విద్యార్థులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మధురానగర్ గ్రామంలోని విన్నర్‌ఎడ్జ్, లక్ష్మిదేవిపల్లి లోని నరేంద్ర విద్యాలయం పాఠశాలలో రాఖీలు విద్యార్థులు కట్టి సంబరాలు జరుపుకున్నారు. మత సామరాస్యానికి ప్రతికకగా నిలిచి రాఖీ పండుగ అన్న చెల్లి అనుబంధాన్ని గుర్తు చేసే పండుగగా కొనసాగుతున్నట్లు ఆయా పాఠశాలల యాజమాన్యాలు విద్యార్థులకు రాఖీ పండుగ విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో విన్నర్‌ఎడ్జ్ పాఠశాల చైర్మన్ మల్లయ్య, ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, నరేంద్ర విద్యాలయం యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## వజ్రోత్సవ వారోత్సవాలలలో బాగంగా ఫ్రీడమ్ రన్

<u>గంగాధర, ప్రభాతవార్త...</u>

స్వతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తి చేసుకున్న సంర్బంగా గంగాధర మండలంలో ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. మధురానగర్ గ్రామంల నుండి పిట్టలపల్లి ఎక్సు రోడ్డు వరకు గంగాధర పోలీస్ వారి ఆద్వర్యంలో యువతను బాగస్వామ్యం చేస్తూ ర్యాలీ తీశారు. ప్రతి ఒక్కరు జండా పట్టుకొని దేశ భక్తి జాతీయతావాదం ఉట్టిపడే విధంగా నిర్వహించారు. ప్రధానా గ్రామపంచాయితీ గర్శకుర్తి, గంగాధర, గ్రామాలలో విదా ర్యర్థులు ఉపాధ్యాయులు ఫ్రీడమ రన్ నిర్వహించారు. ఈకార్యక్రమంలో గంగాధర ఎస్సై రాజు, మధురానగర్ సర్పంచ్ వేముల అంజీ యువత పాల్గొన్నారు.

# ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్ సక్సెస్

## వజ్రోత్సవ ఫ్రీడమ్ రన్‌లో వందలాదిగా పాల్గొన్న యువత కన్నుల పండువగా 2.5 కి.మీ దూరం రన్ చేసిన వైనం

చిగురుమామిడి, ప్రభాతవార్త

75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలు చిగురుమామిడి మండలంలోని వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో సంయుక్తంగా గురువారం రోజున కన్నుల పండువగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో పాంబండ హనుమాన్ దేవాలయం నుండి చిగురుమామిడి బస్టాండు ఆవరణంలోని అంబేద్కర్ విగ్రహం వరకు దాదాపు 2.5 కిలోమీటర్ల దూరం వందలాది మందితో నిర్వహించిన ఫ్రీడమ్ రన్‌లో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ జండాలు చేతిలో పట్టుకొని, జాతీయ గీతాలు, దేశభక్తి పాటలతో ఫ్రీడమ్‌రన్ కొనసాగింది.



అనంతరం ఫ్రీడమ్ రన్‌లో ప్రతిభ కనబరిచిన యువతకు బహుమతులు అందజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల వేశధారణలో డార్విన్ స్కూల్ విద్యార్థులు అందరిని ఆకట్టుకున్నారు. ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఫ్రీడమ్ రన్ నిర్వహించడంలో పోలీస్ శాఖ పాత్ర ఎంతో ముఖ్యమైనదని, వారం రోజుల పాటు కొనసాగే ఈ వజ్రోత్సవ వేడుకల కార్యక్రమంలో రోజు వారి ప్రత్యేక కార్యాక్రమాల నిర్వహణ ఉంటుందని, ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సయ్యద్ ముబీన్ అహ్మద్, ఎంపిడీఓ ఎం నర్సయ్య, ఎస్సై దాన సుధాకర్, విద్యాధికారి కె శ్రీనివాస్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా: నాగశేఖర్, ఐకేపీ ఏపీఎం మట్టెల సంపత్, సర్పంచ్‌లు బెజ్జంకి లక్ష్మన్, సన్నీల్ల వెంకటేష్, బోయిని శ్రీనివాస్, శ్రీమూర్తి రమేష్, పోలీస్ హెడ్ కానిస్టేబుల్ తిరుపతి, శ్రీనివాస్‌రెడ్డి, సీహెచ్ తిరుపతి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీల నాయకులు, పంచాయితీ కార్యదర్శులు, వివిధ



ప్రభుత్వ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఫ్రీడమ్‌రన్ చూడటానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో ఆసక్తి కనబరిచారు.

## మొక్కలు నాటిన కొండగట్టు ఆలయ కమిటి డైరెక్టర్ పుల్కం నర్సయ్య

గంగాధర,ప్రభాతవార్త



గంగాధర మండలం ఆచంపెల్లి గ్రామంలో వెంకటేశ్వర ఆలయంలో సుదర్శన మహా యాగంలో బాగంగా ఆలయ ప్రాంగణంలో కొండగట్టు ఆలయ కమిటి డైరెక్టర్ పుల్కం నర్సయ్య గురువారం మొక్కలు నాటారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు సైకర్యాలపై ఆలయకమిటికి సూచనలు చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ శ్రావణమాసంలో అత్యంత భక్తి శ్రద్దలతో పూజలు చేయడం శుభ పరిణామమం అన్నారు. ఈకార్యక్రమంలో గంగాధర సింగిల్ విండో చైర్మన్ దూలం బాలగౌడ్,నాయకులు యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన మంత్రి

పెగడపల్లి - ప్రభాతవార్త :



మండలంలోని ఐత్‌పల్లి గ్రామానికి చెందిన మ్యాకల మల్లయ్యకు రూ.60 వేయిలు, ఉత్తమ్ అంజయ్యకు రూ.55 వేయిలు, పలుమారు సునితాకు రూ. 40 వేయిలు, కూన కర్ణాకర్‌కు రూ.28 వేయిలు, జేరిపోతుల నాంపెల్లికి రూ. 26 వేయిల మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దర్మపురి క్యాంపు కార్యాలయంలో అబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌బిఎస్ మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, మాజీ కోఅప్షన్ సభ్యులు జానీ పాష, మాజీ డైరెక్టర్ గోలి సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి నేమలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



సిరిసిల్ల పట్టణంలో జనవాసంలోకి నేమలి వచ్చింది. గాంధి చౌక్ వద్ద బిల్లింద్ పై నుండి నేమలి దూకి బట్టల దుకాణంలోకి ప్రవేశించడంతో సాన్థనికులు అటవి అధికారులకు తెలిపిన స్పందించలేదని తెలిపారు. అక్కడే ఉన్న యువకులు నేమలిని పట్టుకోని అటవిశాఖ కార్యాలయంలో అప్పగించినట్లు స్థానికులు తెలిపారు.

## అంత్యక్రియలకు హజరైనా గెల్లు శ్రీనివాస్

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కట్ట రాజయ్య బుధ వారం మృతి చెందగా తమ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న టిఆర్ఎస్ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఏఎమ్‌సి బాలకిషన్ రావు, ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, విండో చైర్మన్ తో పాటు వివిధ ప్రజా ప్రతినిధులు, నాయకులు గురువారం జరిగిన అంత్యక్రియలకు హజరయ్యారు.గెల్లు స్వగ్రామమైన హిమ్మత్ నగర్‌లో గురువారం ఉయ్యాల శ్రీనివాస్ అనే ఆర్ఎంపి వైద్యుడు మృతి చెందగా బాధిత కుటుంబానికి ప్రగాడ సానుభూతి తెలిపి శ్రద్ధాంజలి ఘటించారు.

**- మృతుని కుటుంబానికి సర్పంచ్, ఎంపిటిసి ఆర్థిక సహాయం...**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన కట్ట రాజయ్య బుధవారం మృతి చెందగా అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి గ్రామ సర్పంచ్ రెండు వేలు, ఎంపిటిసి లక్ష్మి భూమయ్య ఐదువేలు అందజేసి వారి ఉదారతను చాటుకున్నారు.

## జమ్మికుంటలో ఫ్రీడం రన్

జమ్మికుంట, ప్రభాత వార్త:



భారత స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవాలలో భాగంగా జమ్మికుంట పట్టణంలో ఫ్రీడం రన్ నిర్వహించారు. మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తాలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్ రావు ఫ్రీడం రన్‌ను ప్రారంభించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ప్రారంభమై గాంధీ చౌరస్తాలో నిత్య జనగణమన గీతంలో పాల్గొని డిగ్రీ కళాశాల మైదానం వరకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేశిని స్వప్న కోటి, కమీషనర్ సమ్మయ్య, జమ్మికుంట సిఐ రామచందర్ రావు, జమ్మికుంట పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, కౌన్సిలర్లు, వైద్యులు డాక్టర్ ముక్క రాము, సుధాకర్, రాజేశ్వరయ్య, సుధాకర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, ప్రముఖులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లి సాయి మహేశ్వర గార్డెన్స్‌లో టిఆర్ఎస్ యువ నాయకులు టెంకురాల్ల కిషోర్ కుమార్ ఆహ్వానం మేరకు పెరుమాండ్ల సిద్ధార్ధ – శైలాజాల వివాహనికి టిఆర్ఎస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి గెల్లు శ్రీనివాస్ యాదవ్ హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. గెల్లుతో పాటు టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్

వీణవంక, ప్రభాత వార్త:

75వ స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ వేడుకలలో భాగంగా గురువారం వీణవంక మండలంలోని రెడ్డిపల్లి నుండి వీణవంక వరకు జరిగిన ఫ్రీడమ్ రన్‌లో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ బాలకిషన్ రావు, జడ్‌పిటిసి వనమాల సాధవ రెడ్డి, తహశీల్దార్ రాజయ్య, ఎంపిడివో శ్రీనివాస్, విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, సిఐ సురేష్, ఎస్ఐ శేఖర్ రెడ్డి, జిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షులు నాగిడి సంజీవా రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు రఘుపాల్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ స్పీకర్ మధుసూదనాచారి

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని దినేష్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకకు మాజీ స్పీకర్ మధుసూదనా చారి హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మొగుళ్ళపల్లి మండలం వేములపల్లి గ్రామానికి చెందిన దోమకుంట్ల రమేష్ కుమారుడు సందీప్ – దీప్తిల వివాహం జమ్మికుంటలో గురువారం జరగగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ మధుసూదనాచారి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మధుసూదనాచారి దోమకుంట్ల రమేష్ మాకు ఎంతో ఆప్తులు అని అన్నారు. రమేష్ ఆహ్వానం మేరకు జమ్మికుంటకు రావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రావికంటి నీలకంఠం, దోమకుంట్ల శంకర్ లింగం, దోమకుంట్ల రవి, దోమకుంట్ల రాజు తదితర వ్యాపారస్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ఈటల

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ పరిధీలోని కొత్తపల్లికి చెందిన రామగిరి నందం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ బాధిత కుటుంబానికి బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు ద్వారా సహాయం అందించి ఆదుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబెల్లి సంపత్ రావు, బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు జీడి మల్లేష్, ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, నాయకులు దొంతుల రాజ్‌కుమార్, కొలకని రాజు, కొమ్ము అశోక్, హరీష్, ఎండి. జానీ, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఆడబిడ్డకు పెండ్లీ కానుకగా కట్నం అందిస్తున్న సర్పంచ్

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి పంచాయితీ పరిధీలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బొడిపల్లి శ్రీలత రవీందర్‌ల కుమార్తె వివాహానికి గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య పెండ్లి కానుకగా 5116 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ విజేందర్ రెడ్డి, వార్డు సభ్యులు చింతల రాజయ్య, అంబాల మధునయ్య, పైడిమల్ల శ్రీనివాస్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఇట్టవేన రాజయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని పలు పాఠశాలల్లో గురువారం రాఖీ పౌర్ణమి వేడుకలను ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ టైనీ టూట్స్‌లో ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలను నిర్వహించారు. కార్యక్రమానికి అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. సోదరీ సోదరుల మద్య అనురాగం పెంచే రక్షాబంధన్ పండుగ వేడుకలను ప్రతి సంవత్సరం అల్ఫోర్స్‌లో జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ సంధర్భంగా నరేందర్‌రెడ్డికి పిల్లలు రాఖీ కట్టి తమ సోదరీబావం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ భారతీయ వనితలందరినీ సోదరీమనులుగా భావించచి వారి పట్ల గౌరవబావం పెంచుకోవాలన్నారు.

**అర్విన్ ట్రీ పాఠశాలలో.. :** స్థానిక అర్విన్ ట్రీ పాఠశాలలో లయన్స్‌క్లబ్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రెయినర్ టి.సంజన, లయన్స్‌క్లబ్ ఉమెన్ ఎంపవర్‌మెంట్ చైర్మన్ రాగి వందనలు పాల్గొని ప్రకృతి సిద్ద వస్తువులతో కాగితాలు, పర్యావరణాన్ని సంరక్షించే వస్తువులతో రాఖీలను సులభంగా తయారుచేసే విధానాన్ని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రమణారావు మాట్లాడుతూ సమాజంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు.

**బ్లూబెల్స్ హైస్కూల్‌లో...:** నగరంలోని హనుమాన్ నగర్ బ్లూబెల్స్ హైస్కూల్‌లో గురువారం విద్యార్థులతో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. త్రివర్ణ పతాక రంగులతో ఉపాధ్యాయులు ప్రత్యేకంగా తయారు చేసిన రాఖీలను విద్యార్థులందరూ కట్టుకుని నువ్వు నాకు రక్ష.. నేను నీకు రక్ష మనిద్దరం దేశానికి రక్ష అంటూ నినాదాలు చేశారు. కార్యకర్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జంగ సునీత మనహోర్‌రెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**పారమిత విద్యాసంస్థలలో..:** నగరంలోని పారమిత విద్యాసంస్థలలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు స్వయంగా తయారు చేసిన రాఖీలను కట్టుకున్నారు. రాఖీ ప్రాశస్త్యాన్ని తెలిపే నాటికను చిన్నారులు ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పారమిత విద్యాసంస్థల డైరెక్టర్ రశ్మిత ప్రసాద్ జన్మదినం సంధర్బంగా కేక్ కట్ చేసి వేడుకలు చేశారు. విద్యాసంస్థల చైర్మన్ ఇ.ప్రసాదరావు, డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, వియుయం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులున్నారు.

భగవతి పాఠశాలలో...: జీవితంలోని చీకటి వెలుగులకు. సుఖ దుఖాలకు ప్రతీకగా నిలిచే తెలుపు, నలుపు రంగుల పట్ల అవగాహనను కలుగ చేస్తూనే రాఖీ పూర్ణిమను పురస్కరించుకుని విద్యార్థులచే రాఖీల పండుగను ఘనంగా నిర్వహించారు. వేదికను తెలుపు.నలుపు రంగుల కలయికతో అలంకరించగా విద్యార్థులు అవే దుస్తులు ధరించి అలరింపజేశారు. పాఠశాల చైర్మన్ బి.రమణారావు, ప్రిన్సిపాల్ బి.విజయలక్ష్మిలు పాల్గొని తెలుపు నలుపు పట్ల అవగాహన కల్పించి విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.







## ప్రజలందరికి రాఖీ పండుగ శుభాకాంక్షలు



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర సోదర సోదరీమణులకు రాష్ట్ర పౌరసరఫరాల, బీసీ సంక్షేమ శాఖ మంత్రి గంగుల కమలాకర్ రాఖీ పండుగ శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలియజేశారు. కుల మతాలకతీతంగా అన్ని పండుగలను గౌరవిస్తూ తెలంగాణలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాలన అందిస్తున్నారన్నారు. ఈ రాఖీ పండుగ అందరూ ఆనందోత్స వాల మద్య జరుపుకోవాలని మంత్రి గంగుల కమలాకర్ ఆకాంక్షించారు.

## ప్రతి ఇంటిపై జెండా ఎగురవేసి ముందంజలో ఉందాం



**జమ్మికుంట, ప్రభాత వార్త:** భారతదేశ స్వతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి 10 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు సాధించుకుందామని మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అన్నారు. ఈ వజ్రోత్సవాల్లో భాగంగా ప్రతి ఇంటిపై ఖచ్చితంగా మువ్వన్నెల జెండా ఎగరవేసి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో జమ్మికుంట పట్టణాన్ని ఉంచుదామని రాజేశ్వర్ రావు, కమీషనర్ సమ్మయ్య, ప్రముఖ వ్యాపారీ ఆర్యవైశ్య సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఈ సందర్బంగా వారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... ఇప్పటికే ప్రపంచ దేశాలలో జమ్మికుంట పేరు మారుమోగి పోతుందని, భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశంలో కూడా జమ్మికుంట ఖ్యాతిని తీసుకెళ్ళిన ఘనత జమ్మికుంట పట్టణ మాజీ సిఐ ప్రశాంత్ రెడ్డి ది అని, నిత్య జనగణమన ఆలాపనతో జమ్మికుంట పేరు ఎల్లాలు దాటి దేశ విదేశాల్లో సైతం జమ్మికుంట గురించి చర్చించుకోవడం అది మనకే గర్వకారణమని అన్నారు. ఇప్పుడు దానిని మరో రూపంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు తెచ్చుకుని జమ్మికుంటకు 10 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు తెచ్చుకునే విధంగా ప్రయత్నం చేద్దామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ రామచంద్ర రావు, తహశీల్ధార్ బండి రాజేశ్వరి, ఎక్సైజ్ సిఐ ఎండి అక్బర్ హుస్సేన్, ప్రముఖ వ్యాపారీ ఎలిమేల రాజేంద్ర ప్రసాద్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హుజురాబాద్, జమ్మికుంట అధ్యక్షులు డాక్టర్ సుధాకర్, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాన్సన్ గ్లోబల్, కోర స్కూల్‌లో ఘనంగా రక్షాబంధన్



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** నగరంలోని జాన్సన్ గ్లోబల్, కోర హైస్కూల్‌లో రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హజరైన పాఠశాల డైరెక్టర్ సింహచలం, హరికృష్ణ మాట్లాడుతూ... అన్న చెల్లెలా అనుబంధానికి ప్రతికా రక్షాబంధన్ అని అన్నారు. అనంతరం పిల్లలు ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ ఈ సమాజానికి, ఈ దేశానికి రక్షగా ఉండాలని, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ మహిపాల్ రెడ్డి, వంగళ సంతోష రెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

# మురిసింది మువ్వన్నెల జెండా

### - 2కే ఫ్రీడమ్ రన్‌కు అనూహ్య స్పందన

**కోరుట్ల, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను పురస్కరించుకొని పోలీసు, మున్సిపల్, రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్‌ను గురువారం ఉదయం చేపట్టారు. ఈ 2కే రన్‌లో పెద్ద ఎత్తున విద్యార్థులు, యువకులు, పట్టణ ప్రముఖులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, అంగన్‌వాడీలు, ఆర్పీలు చిన్నాపెద్దా తేడా లేకుండా పెద్ద ఎత్తున స్థానిక శ్రీకృష్ణ మందిరం నుండి నంది చౌరస్తా వద్దకు జాతీయ పతకాన్ని చేతపట్టి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో పరుగులు తీస్తుంటే మువ్వన్నెల జెండా మురిసిపోయింది. ఈ రన్‌ను కోరుట్ల సీఐ రాజశేఖర్‌రాజు, ఎస్సై సతీష్, శ్యామ్‌రాజ్, మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్, జడ్పీటీసీ దారిశెట్టి లావణ్యరాజేష్, ఎంపీపీ తోట నారాయణ, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్, తహశీల్దార్ రాజేష్‌లు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఈ రెండు కిలోమీటర్ల పాటూ చేపట్టిన పరుగులో మొదటగా లక్ష్యం చేరుకున్న వారికి మెడల్స్ అందించారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్బంగా 15రోజుల పాటూ భారత వజ్రోత్స వాల వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు. విదేశీ బానిస సంకెళ్ల తెంచుకొని యావత్ భారతవణి స్వేచ్ఛ వాయువులు పిలుస్తూ 75ఏళ్ల గడుస్తున్న సందర్భంగా దేశ వ్యాప్తంగా 15రోజుల పాటూ సంబురాలు, దేశభక్తి పెంపొందించే కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాలు ఆదేశించాయన్నారు. ప్రతి ఒక్కరు విధిగా తమ ఇంటిపై జాతీయ పతకాన్ని నిబంధనలకు అనుగుణంగా ఎగురవేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు, ఆయా వార్డుల కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, యువకులు, పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.






# వేములవాడలో ఫ్రీడమ్ 2కే రన్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ మున్సిపల్ పాలకవర్గం, పట్టణ పోలీసుశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడం 2కే రన్‌ను మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు గురువారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాధవి మాట్లాడుతూ 75వ స్వతంత్ర వజ్రోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్, పోలీసుశాఖ ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. మహనీయుల త్యాగాలను స్మరిస్తూ దేశభక్తిని పెంపొందించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ 15 రోజుల పాటు భారత వజ్రోత్సవ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ తమ ఇంటిపై జెండా ఎగురవేసే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించిందని, ప్రతి ఒక్కరూ ఫ్లాగ్ ఆఫ్ కోడ్‌ను అనుసరిస్తూ జాతీయ జెండా గౌరవానికి భంగం కలగకుండా వారి ఇంటిపై భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని ప్రపంచానికి తెలియజేయాలన్నారు. అనంతరం 2కే రన్‌లో భాగంగా విజయం సాధించిన విజేతలకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ శ్యాంసుందర్‌రావు, పట్టణ సీఐ వెంకటేష్, కౌన్సిలర్లు, లయన్స్ క్లబ్, వాకర్స్ క్లబ్ అధ్యక్షులు, పాత్రికేయులు, పోలీసు, ఫైర్, మున్సిపల్ సిబ్బంది, గురుకుల విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

# దళిత బంధులాగా నేతన్నలకు నేత బంధు ఇవ్వాలి

- టూరిస్ట్ ఎమ్మెల్యేగా వచ్చి పోతున్న కెటిఆర్
- పార్లమెంట్ నియోజకవర్గాన్ని పట్టించుకోని ఎంపి బండి
- ప్రజల సమస్యలను పాదయాత్రలో చెబుతున్నారు....
- కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్
- నేడు వేములవాడకు చేరుకోనున్న పాదయాత్ర



**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 11, ప్రభాతవార్త:** చనిపోయిన తరువా ఇచ్చే భీమా కాదని బతికుండగానే నేతన్నలకు నేతబంధు ఇవ్వాలని కరీంనగర్ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ గౌడ్ డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, కాంగ్రెస్ పార్టీ పటిష్టం కోసం చేపట్టిన పాదయాత్ర సిరిసిల్లకు చేరకుంది. బుదవారం అయ్యప్ప స్వామి ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రబాకర్ మాట్లాడుతూ దళితబందు లాగా నేతన్నల కోసం నేతబందును అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బిజెపి, టిఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను తన పాదయాత్రలో ప్రజలకు వివరిస్తున్నట్లు తెలిపారు. తన పాదయాత్రలో మోడి 15 లక్షలు వేస్తానని చెప్పి వేయలేదని కానీ జిఎస్టీ, పెట్రోల్, డిజిల్, గ్యాస్, నిత్యావసర సరుకుల దరలు పెంచి పదిహేను లక్షలు తమ గుంజుకున్నారని ప్రజలు చెబుతున్నారని తెలిపారు. కరీంనగర్ నియోజకవర్గంలో అనేక సమస్యలున్నా ఎంపి బండి సంజయ్ పట్టించుకోవడం లేదని ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ప్లీజ్ అంటూ తిరుగుతున్నాడని ఎద్దేవా చేశారు. బిజెపి స్వాతంత్ర్య ఉద్యమాన్ని అవమానపర్చే విదంగా గాందీజిని చంపిన గాడ్సేను పూజించే వారు 75 సంవత్సరాల వేడుకలను జరిపుకునే నైతిక హక్కు లేదన్నారు. హిందుగాళ్లు బొందుగాళ్లని ఈ గుండు, కవితను ఒడగొట్టాలని ఆ గుండు గెలవగానే వాపును చూసి బలం అనుకుంటున్నారని మండిపడ్డారు. సిరిసిల్ల నియోజకవర్గానికి మంత్రి కెటిఆర్ ఒక టూరిస్ట్ ఎమ్మెల్యేగా వచి ్చపోతున్నారని ఆరోపించారు. కెటిఆర్‌కు వ్యతిరేకంగా మాట్లాడితే అక్రమంగా కేసులు పెడుతూ వేదింపులకు గురి చేస్తున్నారని పొన్నం దుయ్యబట్టారు. కెటిఆర్ పర్యటనకు వస్తే ముందస్తు అరెస్టలు ఎందుకంటూ ప్రశ్నించారు. ఇక్కడి ప్రజలు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించారని బందోబస్తు లేకుండ స్వేచ్ఛగా ఎందుకు తిరగడం లేదంటూ విమర్శించారు. నియోజకవర్గంలో కొంత మంది షాడో ఎమ్మెల్యేలుగా చలామణి అవుతూ అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని పొన్నం ప్రబాకర్ ఆరోపించారు. మంత్రి సిరిసిల్లకు వస్తే కనీసం వినతపత్రం ఇవ్వడానికి కూడ పోలీసులు అడ్డుకుంటున్నారని పెర్కొన్నారు. సిరిసిల్ల విలీన గ్రామాలను ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. విలీన గ్రామాలలో అనేక సమస్యలు పించన్‌లు, రైతురుణమాఫీతో పాటు అనేక సమస్యలను ప్రజలు పాదయాత్రలో వివరిస్తున్నారని తెలిపారు. వేములవాడ ఆలయ అభివృద్ధి కోసం 100 కోట్లు కేటాయిస్తామని చెప్పినప్పటికి అమలు కావడం లేదన్నారు. పాదయాత్ర కరీంనగర్ నియోజకవర్గ పరిధిలో ఈ నెల 18 వరకు కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగుల సత్యనారాయణ గౌడ్, వేములవాడ నియోజకవర్గ ఇంచార్జి ఆది శ్రీనివాస్, సిరిసిల్ల పట్టణ అద్యక్షులు సంగీతం శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సూర దేవరాజ్, జిల్లా ఎస్సీ సెల్ అద్యక్షులు ఆకునూరి బాల్‌రాజ్, తంగళపల్లి మండల అద్యక్షుల టోని, నాయకులు నర్సయ్య, నాలుక సత్యం

# వజ్రోత్సవ వేడుకలు

- మహోన్నతులుగా ఎదగాలి
- ఎల్ఎండిలో ఫ్రీడం రన్ ప్రారంభం - ఎమ్మెల్యే డాక్టర్ రసమయి



**తిమ్మాపూర్,ప్రభాతవార్త :** మహనీయుల స్ఫూర్తితో ప్రతీ ఒక్కరూ ముందుకు సాగుతూ మహోన్నతులుగా ఎదగాలని మానకొండూర్ ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ రసమయి బాలకిషన్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం మహాత్మనగర్(ఎల్ఎండీ కాలనీ)లోని అమరవీరుల స్థూపం నుండి రామలీల మైదానం వరకు అన్ని శాఖల అధికారులు ఏర్పాటు చేసిన ఫ్రీడం రన్ లో ఆయన పాల్గొని విద్యార్థులతో కలిసి పరుగు తీశారు. ఆయన మాట్లాడుతూ...స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ పిలుపు మేరకు వజ్రోత్సవ వేడుకలను ఈ నెల 8నుండి 22వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు, దేశ భక్తిని చాటాలే, ప్రతీ ఇంటా మువ్వన్నెల జెండా ఎగిరేలా పలు కార్యక్రమాలను రాష్ట్ర వ్యాప్తంగా అధికారికంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలంగా వచ్చిన స్వాతంత్ర్యం కారణంగా స్వేచ్ఛా వాయువులను పీల్చుకుంటున్నామని తెలిపారు. మహనీయులు, అమరుల త్యాగాలను గుర్తు చేసుకుంటూ బుధవారం నాడు స్వేచ్ఛా పరుగును మొదలు పెట్టాలని ఫ్రీడం రన్ ని నిర్వహిస్తున్నట్లు, ఇందులో భాగంగానే మహాత్మనగర్ లో నిర్వహించడం అభినందనీయమని అన్నారు. బ్రిటీషు వారితో జరిగిన స్వాతంత్ర్య పోరాటం మనకు తెలియదని, అహింసా పద్దతిలో మహనీయుల త్యాతాలు, పోరాటాల ఫలితంగా సిద్ధించిన భారత దేశంలో మనం స్వేచ్ఛా వాయువును పీల్చు కుంటున్నామని తెలిపారు. అణచివేతలు, ఆక్రందనల నుంచి తెలంగాణ రాష్ట్రం వచ్చినట్లే...నాడు స్వాతంత్ర్య పోరాటం మొదలై ప్రపంచంలోనే అహింసా పద్దతిలో భారత దేశం సిద్ధించిందని గుర్తు చేశారు. గాంధీ పుట్టిన నేలపై అహింసా పద్దతిలో దేశాన్ని సాధించుకున్నామని, అందుకే గాంధీజీ విగ్రహాలు అన్నీ దేశాల్లో ఉన్నాయని తెలిపారు. స్ఫూర్తి, పోరాట శక్తి, ప్రజలను కదిలించే నైపుణ్యం ఉంటే రక్తం చుక్క కారకుండా అహింసా పద్దతిలో దేశాన్ని సాధించుకున్నామని గుర్తు చేశారు. భారత దేశాన్ని తీవ్రవాదం, ఉగ్రవాంద నుండి రక్షించుకోవాల్సిన అవసరం అందరిపై ఉందన్నారు. దేశ అభివృద్ధిలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. విద్యార్థి దశ కీలకమైనదని, మహనీయుల అడుగు జాడల్లో నడుస్తూ ప్రతీ విద్యార్థి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గాంధీ సిద్ధాంతాలతో తెలంగాణ రాష్ట్రం కోసం తెలంగాణలో పోరాటం చేసి సాధించుకున్నామని తెలిపారు. ప్రతీ జెండా ఇంటిపై ఎగురాలని...ఆ దిశగా ప్రతీ విద్యార్థి వారి తల్లిదండ్రులకు సమాచారం ఇస్తూ దేశ భక్తిని చాటేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇఫ్కో రాష్ట్ర డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సర్పంచ్ జక్కని శ్రీవాణి, తహసీల్దార్ కనుకయ్య, తిమ్మాపూర్ సీఐ శశిధర్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్‌రెడ్డి, ఎంపీవో కిరణ్ కుమార్, ఎక్సైజ్ సీఐ ఇంద్రప్రసాద్, ఎంఈవో శ్రీనివాసరెడ్డి, ప్రిన్సిపాల్ రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, వార్డు సభ్యులు, మహాత్మ జ్యోతిబాపూలే విద్యార్థులు, కేజీబీవీ విద్యార్థులు, శ్రీచైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# జాతీయ సమైక్యతను చాటేలా ఫ్రీడమ్ రన్

- గోదావరిఖని టూటౌన్ సిఐ కూచన శ్రీనివాస రావు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** జాతీయ సమైక్యతను చాటేలా ఫ్రీడమ్ రన్ నిర్వహించడం జరిగిందని గోదావరిఖని టూటౌన్ సిఐ కూచన శ్రీనివాస రావు అన్నారు. 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా గురువారం యైటింక్లయిన్‌కాలనీ అబ్దుల్ కాలం స్టేడియంలో సిఐ కూచన శ్రీనివాస రావు ఫ్రీడం రన్ ప్రారంభించారు. ఈ రన్ అబ్దుల్ కలాం స్టేడియం నుంచి షిర్కే బస్టాండ్ తెలంగాణ చౌరస్తా మీదుగా వివేకనందా విగ్రహం సెంటర్ వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో కార్పొరేటర్లు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, స్కూల్ విద్యార్థులు, యువకులు పాల్గొని భారత్ మాతాకీ జై, జైకిసాన్ జై జవాన్ జైహిందూ అంటూ నినాదాలు చేస్తూ విజయవంతంగా ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ రాబోయే తరాల గురించి బారత జాతి ఖ్యాతిని స్వతంత్ర పోరాటం యొక్క ప్రాముఖ్యతను తెలియజేయాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని అన్నారు. స్వాతంత్రం సిద్ధించే వరకు ఎంతో మంది ప్రాణ త్యాగాలు చేయడం జరిగిందని అన్నారు. మహానుభావుల జీవిత చరిత్రలు చదివి వాళ్ల ఆశయాలకు అడుగులు వేయాలని అన్నా రు. ఈ కార్యక్రమంలో సిఐ 2 అఫ్జలోద్దిన్, ఎస్ఐలు శ్యాంపటేల్, కళాధర్ రెడ్డి, అహ్మదుల్లా, అమ్రోజ్ తదితరులున్నారు.



# సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శం సిఎం కెసిఆర్

- తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఆదర్శంగా సిఎం కెసిఆర్ నిలుస్తున్నారని తెరాసా జిల్లా అధ్యక్షుడు, రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. గురువారం గోదావరిఖని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజక వర్గంలోని 46 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం వైస్ ఎంపిపి మట్ట లక్ష్మి మహేందర్ రెడ్డి, కార్పొరేటర్లు సాగంటి శంకర్, శంకర్ నాయక్, కల్వచర్ల క్రిష్ణ వేణి భూమయ్య, సర్పంచ్‌లు ధర్మాజీ క్రిష్ణ, ఎదులాపురం నీరజ వెంకటేష్, దేవమ్మ రాములు, నాయకులు కుర్ర నూక రాజు, నూతి తిరుపతి, విజయ్ రెడ్డి, ఆర్శనపల్లి శ్రీనివాస్, తహశీల్దార్ వేణుగోపాల్, అధికారులు అనిల్ రెడ్డి తదితరులున్నారు.

**అన్నార్థులను ఆదుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యత :** సమాజంలో నిరాధారణకు గురైన అన్నార్థులను ఆదుకోవడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా స్వీకరించాలని ఎమ్మెల్యే చందర్ సూచించారు. గురువారం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ కుమారుడు, విజయమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు కోరుకంటి మణిదీప్ రోజును పురస్కరించుకొని శ్రీధర్మశాస్త్ర నిత్య అన్నదాన వ ఏదికలోని వృద్ధులకు వస్త్రాదానం, అన్నదానంతోపాటు 9వ డివిజన్‌లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు బుక్స్, పెన్నులు, పండ్లు ఎమ్మెల్యే, కోరుకంటి మణిదీప్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు నాయకులున్నారు.

# ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ

- తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి



**గోదావరిఖని, ప్రభాతవార్త:** అన్నా చెల్లెళ్ల, అక్కా తమ్ముడు ప్రేమానురాగాలకు రాఖీ పండుగ ప్రతీకని తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోలేటి దామోదర్ అన్నారు. రాఖీ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రజలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సోదరీ సోదరుల అనుబంధానికి గుర్తు మాత్రమే కాకుండా ఆత్మీయుల మధ్య కూడా ఐక్యమత్యానికి, పరస్పరం సహకారానికి చిహ్నంగా రాఖీ పండుగ అని దామోదర్ పేర్కొన్నారు. నేటి సమాంలో మానవతా విలువలు మంట గలుస్తున్న తరుణంలో రాఖీ పండుగ జరుపుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ పండుగ మానవ సంబంధాల మెరుగుదలకు దోహద పడుతుందని ఆయన తెలిపారు. నిద్రావస్థలో ఉన్న మానవీయ విలువలను ఇటువంటి పండుగలు తిరిగి మేలు కొలుపుతాయని ఆయన అన్నారు. ఈ పండుగలన్నింట ఇకీ మహిళలే కారణభూతులని, దేశ చరిత్రలోనే ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉద్యోగాల పరంగా తెలంగాణలో మహిళా సాధికారత విషయంలో సిఎం కెసిఆర్ అవిరళంగా కృషి చేస్తున్నారని దామోదర్ ఆ ప్రకటనలో కొనియాడారు.

# భారత వజ్రోత్సవాల సందర్భంగా ఆటల పోటీలు



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** మండలంలోని దుర్శేడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలు 76వ వసంతాల ఉత్సవ వేడుకలలో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఆటల పోటీలను గ్రామ సర్పంచ్ గాజుల వెంకటమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం 15 రోజుల పాటు నిర్వహించే స్వాతంత్ర్యం భారత వజ్రోత్సవం వేడుకల్లో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, కార్యదర్శి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రాజమౌళి, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## వృద్దులకు పండ్లను పంపిణీ చేసిన టిఆర్ఎస్ నేతలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



తంగళపల్లి మండల కేంద్రంలోని లగిశెట్టి శ్రీనివాస చారిటబుల్ ట్రస్టులో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ అభివృద్ధి ప్రదాత బోయినపల్లి వినోద్ కుమార్, డాక్టర్ మాధవిల వివాహ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని టిఆర్ఎస్ నాయకులు వృద్దులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినోద్ కుమార్ దంపతులు మరెన్నో వివాహ వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు బండి జగన్, నేరెళ్ల అనిల్‌గౌడ్, ఎగుర్ల కనకరాజు, ఒగ్గు లింగం, అంకారపు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతిచెందిన సంఘటన తంగలపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కులో చోటు చేసుకుంది. మృతుని తల్లి పల్లె ఎల్లవ్వ తెలిపిన వివరాల ప్రకారం ముస్తాబాద్ మండలం మొర్రాయిపల్లి గ్రామానికి చెందిన పల్లె నర్సింహులు(35) బ్రతుకు దెరువు నిమిత్తం తన భార్య పల్లె మమతతో కలిసి తంగళపల్లి మండలం టెక్స్‌టైల్ పార్కులో నివాసం ఉంటున్నాడు. పద్మనగర్ గ్రామంలోని అభయాంజనేయ రైస్ మిల్లులో మిషన్ ఆపరేటర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈ క్రమంలో గురువారం ఉదయం 6 గంటల ప్రాంతంలో నర్సింహులు మరణించినట్లు తమకు ఫోన్ రాగా హుటాహుటిన వచ్చి చూసే సరికి నర్సింహులు అనుమానాస్పద స్థితిలో చనిపోయి ఉన్నాడని, తన కుమారుడి మరణం పట్ల అనుమానం వ్యక్తం చేసింది. తమ కోడలు ఓ వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకోగా ఇట్టి విషయంలో మందలించడం జరిగిందని, ఇప్పుడు తమ కుమారుని మృతికి తన కోడలు, సదరు వ్యక్తిపై అనుమానం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

## బోరు మోటారు ఏర్పాటుకు నిధులు మంజూరు

*చందుర్తి, ప్రభాతవార్త :*

చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో పురగిరి క్షత్రియ పెరిక సంఘానికి మండల పరిషత్ నిధుల ద్వారా బోరు మోటారు ఏర్పాటుకు లక్ష 20 వేల రూపాయలు ప్రొసీడింగ్ కాపీని గురువారం ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ సంఘం సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మౌళిక వసతుల ఏర్పాటుకు ఎమ్మెల్యే రమేష్‌బాబు సహకారంతో మావంతు కృషిచేస్తామన్నారు. మిగతా గ్రామాల అభివృద్ధికి కూడా కృషిచేస్తామన్నారు. వైస్ ఎంపీపీ మందాల అబ్రహం, సింగిల్విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్,ఎంపిడివో రవీందర్, కోఆప్షన్ బత్తుల కమలాకర్, సర్పంచ్ దుమ్ము ఆనంద్, నాయకులు మాదాస్ ప్రసాద్, దేవస్వామి, పోతరాజు, నగేష్, తిరుపతి, కుశాల్, అజయ్, వెంకన్న పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా ఫ్రీడమ్ రన్

**- విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన ప్రజాప్రతినిధులు, అధికారులు**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 75వ స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండల కేంద్రంలో పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమం నిర్వహించగా, ఈ ఫ్రీడమ్ రన్‌ను రూరల్ సీఐ ఉపేందర్, ఎంపీపీ పడగల మానస రాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సింగిరెడ్డి రవీందర్‌రెడ్డిలు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా తంగళపల్లి మండల కేంద్రం నుండి పద్మనగర్ వరకు జాతీయ జెండాలతో భారత్ మాతకై జై అంటూ ఫ్రీడమ్ రన్‌లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నేతలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా 15 రోజుల పాటు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో అందరూ స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని కోరారు. ప్రజల్లో దేశభక్తి, జాతీయ స్ఫూర్తి కొనసాగేలా కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. అనంతరం ఈ ఫ్రీడమ్ రన్‌లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లక్ష్మారెడ్డి, ఎంపిడివో లచ్చాలు, ఫ్యాక్స్ చైర్మన్ బండి దేవదాస్, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, మాజీ సర్పంచ్ అంకారపు రవీందర్, స్థానిక వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు, ప్రజాప్రతినిధులు, నేతలు తదితరులు పాల్గొన్నారు.

## అంకుసాపూర్ గ్రామంలో స్వాతంత్ర్య భారత వజ్రోత్సవ వేడుకలు

*తంగళపల్లి, ప్రభాతవార్త :*

ఆజాదికా అమృత్ మహోత్సవాల్లో భాగంగా తంగళపల్లి మండలంలోని అంకుసాపూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్, 1 కే రన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు స్థానిక ప్రజాప్రతినిధులు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొయ్యడ నాంపల్లి, ఎంపిటిసి కుంటయ్య, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు, యువకులు పాల్గొన్నారు.

## మై గిఫ్ట్ సంస్థ ఆధ్వర్యంలో రాఖీ వేడుకలు

*చందుర్తి, ప్రభాతవార్త :*



మై గిఫ్ట్ సామాజిక సేవా సంస్థ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను దేశ సరిహద్దుల్లో నిర్వహించారు. రాఖీ పౌర్ణమి పురస్కరించుకొని దేశం కోసం అహర్నిశలు పోరాడుతున్న మన భారత సైనికులకు మైగిఫ్ట్ యువ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం రక్షా బాండ్లు కట్టి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మై గిఫ్ట్ సేవా సంస్థ వ్యవస్థాపకులు ఆర్మీ అధికారి డాక్టర్ పెరుక రాజు మాట్లాడుతూ కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు భారతీయులంతా నిర్భయంగా జీవిస్తున్నారంటే నియంత్రణ రేఖ వద్ద పహారా కాసే సైనికులే నని వారికి మరింత భరోసా కల్పించడం అందరి బాధ్యత అన్నారు. ఈ సందర్భంగా సైనికులు తమ ఆనందాన్ని వెల్లబుచ్చి హర్షం వ్యక్తం చేశారు. ఆర్మీ అధికారి రాజు మైగిఫ్ట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

## వీఆర్ఏల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**- సంఘీభావం ప్రకటించిన బిజెపి నాయకులు**

*చందుర్తి, ప్రభాతవార్త :*



వీఆర్ఏల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని బిజెపి మండల అధ్యక్షుడు రాకేష్, బండపల్లి ఎంపిటిసి గడ్డం రణధీర్‌రెడ్డి అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో వీఆర్ఏలు గత 20 రోజుల నుండి నిరసన దీక్ష చేస్తుండగా వీరికి గురువారం బీజేపీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు పే స్కేల్ ఇవ్వాలని, అలాగే అర్హులైన వీఆర్ఏలకు పదోన్నతి కల్పించాలన్నారు. 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగం ఇవ్వాలన్నారు. వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు మార్త సత్తయ్య, సిరికొండ శ్రీనివాస్, సిర్రం తిరుపతి, లక్ష్మారెడ్డి, హన్మయ్యచారి, మొకిలె విజేందర్, మ్యాకల మహిపాల్, విజయ్, మండల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి

*వేములవాడ, ప్రభాతవార్త :*

వేములవాడ అర్బన్ మండలం బీజేపీ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ ఎర్రం నర్సయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, తెరాస సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు. గురువారం నర్సయ్య భౌతిక కాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన వెంట సర్పంచ్ కొండపల్లి వెంకటరమణారావు, టిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ వనపటల సందీప్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షుడు చిట్ల సతీష్,



## యాదవులు అన్ని రంగాల్లో రాణించి జాతి ఐక్యత కోసం కష్టపడి పనిచేయాలి

**- జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్**

*తంగళపల్లి, ప్రభాతవార్త :*



యాదవులు అన్ని రంగాల్లో రాణించి జాతి ఐక్యత కోసం కష్టపడి పనిచేయాలి అని జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ అన్నారు. సిరిసిల్ల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో జిల్లా యాదవ సంఘం అధ్యక్షుడు మిరాల భాస్కర్ యాదవ్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం జరుగగా జిల్లా పూర్తిస్థాయి యాదవ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకుని రాష్ట్ర నాయకులు బండ నర్సయ్య యాదవ్ కమిటీని ప్రకటించారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా అంబటి సంతోష్ యాదవ్, గౌరవ అధ్యక్షులుగా మల్లేష్ యాదవ్, గౌరవ సలహాదారులుగా ఎన్.రాజయ్య యాదవ్, ఉపాధ్యక్షులుగా గోద యాదగిరి, ఎలుక వెంకన్న, జడల చిన్న శ్రీనివాస్, చిరం నాగరాజు, బొబ్బల మల్లేశం యాదవ్, కోశాధికారిగా గోగు మల్లేశం యాదవ్, జిల్లా అధికార ప్రతినిధిగా పోచవేణి గంగయ్య యాదవ్, ప్రచార కార్యదర్శిగా పొన్నవేణి రాజు యాదవ్, సహాయ కార్యదర్శులుగా అన్నవేని బాలయ్య, మందాటి రాజలింగం, నక్క బాలయ్య, ముఖ్య సలహాదారులుగా తోట్ల రాములు, ఆత్మకూరు చంటి యాదవ్, అమ్ముల చంద్రయ్య, చెన్నవేని తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శిగా నరేష్, ప్రచార కార్యదర్శులుగా కేశవేణి శ్రీనివాస్, జక్కుల కొమురయ్య యాదవ్, కార్యవర్గ సభ్యులుగా శ్రీనివాస్, బండ అంజయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, అరకుటి మహేష్, అన్నవేని పర్శరాములు, రాజేశం, రమేష్, పర్శరాములు నియామకమయ్యారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ సభ్యులను జిల్లా అధ్యక్షుడు భాస్కర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ యాదవ కుల సంఘ అభివృద్ధికి బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. మంత్రి కేటిఆర్ సహకారంతో జిల్లా యాదవ సంఘాన్ని అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. జిల్లా యాదవ సంఘం నాయకులు మందాటి తిరుపతి యాదవ్, మోతె మహేష్ యాదవ్, బండి దేవేందర్ యాదవ్, అలవాల శ్రీనివాస్ యాదవ్, జిల్లా యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసిన జోగాపూర్ ఎంపీటీసీ



**చందుర్తి, ప్రభాతవార్త :** 75వ భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని చందుర్తి మండలం జోగాపూర్ ఎంపీటీసీ మ్యాకల గణేష్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఎంపీటీసీ గణేష్ మాట్లాడుతూ భారత స్వతంత్ర వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా యువకులు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ఎంపిటిసి గణేష్‌ను మండల ప్రజాప్రతినిధులు అభినందించారు.

## భారీ జాతీయ పతాకం ఆవిష్కరణ



**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి మండలం మల్యాల ప్రాథమిక పాఠశాలలో భారత 75వ స్వతంత్ర వజ్రోత్సవాల కార్యక్రమాన్ని పురస్కరించుకొని భారీ జాతీయ పతాకాన్ని గురువారం పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గడప రఘుపతిరావు ఆధ్వర్యంలో విద్యార్థులు ఆవిష్కరించారు. స్వతంత్ర వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా 75 మీటర్ల జాతీయ పతాకాన్ని ప్రదర్శించడం జరిగిందని ప్రధానోపాధ్యాయులు రఘుపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గునుకుల శ్రీనివాస్, మానస అంగన్వాడీ ఉపాధ్యాయులు జ్యోతి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రక్షాబంధన్, స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్షాబంధన్, భారత వజ్రోత్సవ వేడుకల కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రహ్మకుమారీలు గాంధీ నేర్పిన శాంతి అహింసా మార్గంలో నడుస్తూ ప్రజలకు ఆదర్శంగా ఉన్నారని, వీరి ఆశ్రమంలో మానసిక ప్రశాంతత కోసం ప్రజలకు ఉచితంగా మెడిటేషన్ యోగా, శివ ఆరాధన వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ రామ, సిస్టర్ నళిని, తోట సత్తయ్య, మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## వజ్రోత్సవాలతో మురిసిన మువ్వన్నెల జెండా

**మల్యాల, ప్రభాత వార్త:** 75 సంవత్సరాల భారత జాతీయ పతాకం వజ్రోత్సవాల సందర్భంగా మల్యాల మండలంలో గురువారం పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ నుండి మల్యాల బ్లాక్ చౌరస్తా వరకు త్రివర్ణ పతకాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, యువకులు జాతీయ జెండాలతో ప్రదర్శన జరిపన అనంతరం పలుచోట్ల మొక్కలు నాటారు. అంతేకాకుండా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో వజ్రోత్సవాల సందర్భంగా కళాకారుడు శ్రీనివాస చారి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు ధర్మకర్తల మండలి ఆధ్వర్యంలో పలుచోట్ల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, ఏఎంసి ఉపాధ్యక్షులు ఆసం శివ, తహశీల్దార్ సుజాత, ఎస్ఐ చిరంజీవి, ఎంపివో వాసవి, కొండగట్టు సహాయ ఈవో శ్రీనివాస్, మల్యాల ఏఎస్ఐ చిలుక శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

## దేశభక్తిని గుండెల్లో నింపుకొని జాతీయ సమైక్యతను చాటుదాం




### రాజన్న ఆలయ ఈవో రమాదేవి

**వేములవాడ, ప్రభాతవార్త :** దేశభక్తిని గుండెల్లో నింపుకొని జాతీయ సమైక్యతను చాటుదామని రాజన్న ఆలయ ఈవో ఎల్.రమాదేవి అన్నారు. 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవాలలో భాగంగా దేవాదాయశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాజన్న ఆలయ ప్రాంగణం నుండి సంస్కృత విద్యాసంస్థల విద్యార్థిని విద్యార్థులతో నగర సంకీర్తన నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ఎందరో మహనీయులు కష్ట, నష్టాలకు ఓర్చి వారి విలువైన జీవితాలను త్యాగం చేశారని, అలాంటి మహనీయులను స్మరిస్తూ, స్వతంత్ర ఉద్యమాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపైన ఉందన్నారు. ఈ నగర సంకీర్తన దేశ భక్తిని చాటి చెప్పడానికి, దేశ సమైక్యతను దశదిశల వ్యాపింపజేయడానికి, మన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను కీర్తించుకోవడానికి ఉద్దేశించబడినది అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో ప్రతాప నవీన్, శ్రీనివాస్, పర్యవేక్షకులు బి.తిరుపతిరావు, సంస్కృత విద్యా సంస్థల ఇంచార్జి ప్రిన్సిపాల్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

## కేశవపట్నం పోలీస్ ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహణ



**శంకరపట్నం, ప్రభాత వార్త:** 75వ స్వతంత్ర్య భారత్ ఆజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా గురువారం కేశవపట్నం ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఫ్రీడం 2 కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శంకరపట్నం జడ్పిటిసి నిమ్మపల్లి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హజరై జెండా ఊపి 2కె రన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... 75వ భారత స్వతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శంకరపట్నం మండలంలో జాతీయ రహదారి నుండి మక్త వరకు, మక్త నుండి అంబేద్కర్ విగ్రహం వరకు జాతీయ జెండాలను చేతభూని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రభుత్వ ఉద్యోగులు, యువకులు ఫ్రీడం రన్‌లో పాల్గొన్నట్లు తెలిపారు. ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్ ఫ్రీడం 2 కె ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన యువకులకు బహుమతులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ గూడూరి శ్రీనివాస్ రావు, ఎంపిడివో టి. జయ శ్రీ, ఎస్ఐ దేశ్ చంద్రశేఖర్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పల్లె సంజీవ రెడ్డి, కేశవపట్నం ఎంపిటిసి ఏనుగుల అనిల్, ఎంపిటిసి బుద్ధ ఆర్తి వరలక్ష్మి, సంపత్, సర్పంచులు కాటం వెంకట రమణ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు మహిపాల్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చౌకమల్ల వీరస్వామి, నాయకులు శ్రీనివాస్, సంపత్, మహేష్, నరసింహ రెడ్డి, పోలీసులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ ప్రభుత్వ నిధుల విడుదల గురించి సమాచార హక్కు చట్టంలో దరఖాస్తు

**శంకరపట్నం, ప్రభాత వార్త:** గ్రామ పంచాయితీ ప్రభుత్వ నిధుల విడుదల గురించి సమాచార హక్కు చట్టం 2005 దరఖాస్తు చేసుకున్న నేటికి ఎలాంటి సమాచారం ఇవ్వలేదని జిల్లా కలెక్టర్‌కు కేశవపట్నం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమ నేత సయ్యద్ ఆరీఫ్ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆరీఫ్ మాట్లాడుతూ... శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామ పంచాయితీకి ప్రభుత్వం విడుదల చేసిన నిధుల వివరాల గురించి 2019 మార్చిలో సమాచార హక్కు చట్టం 2005 దరఖాస్తు చేసుకోగా అప్పటి పంచాయితీ కార్యదర్శి జిరాక్స్ పత్రాలకు 408 రూపాయలు, డిడి తీసి అందజేస్తే ఇస్తామని నోటిసులు అందజేయగా అట్టి నోటీస్ మేరకు డిడి తీసి 10 నెలలు గడుస్తున్న నేటికి పంచాయితీ కార్యదర్శి, గ్రామ పంచాయితీకి సంబంధించిన అధికారులు తమకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదని కరీంనగర్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సమాచార హక్కు చట్టం కమీషనర్ కు ఫ్యాక్స్ ద్వారా ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు.

## చింతకుంటలో ఉత్సాహంగా ఫ్రీడం రన్



**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామంలో కొత్తపల్లి మండల పరిషత్ ఆధ్వర్యంలో 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవ వజ్రోత్సవ ఉత్సవాలలో భాగంగా గురువారం చింతకుంట బస్టాండ్ నుండి శాతవాహన యూనివర్సిటీ వరకు ఉత్సాహంగా ఫ్రీడం రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్, జడ్పిటిసి పిట్టల కరుణా రవీందర్, తహశీల్ధార్ సిహెచ్ శ్రీనివాస్, ఎస్ఐ ఎల్లయ్య గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపిపి పిల్లి శ్రీలత మహేష్ జెండా ఊపి ఫ్రీడం రన్‌ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్, సర్పంచ్ మంజుల సమ్మయ్య, మండల కో ఆప్షన్ షరీఫ్, వార్డు సభ్యులు సత్యం చాంద్ పాషా, సెక్రటరీ లక్ష్మణ్, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.

## దివ్యాంగ బాలికలకు కిట్‌ల పంపిణీ

**మల్యాల, ప్రభాత వార్త:** మల్యాల మండలంలో స్త్రీ శిశు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులైన బాలికలకు ప్రభుత్వం సరఫరా చేసిన పోషక విలువలు కలిగిన కిట్లను గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపిపి మిట్టపల్లి విమల, జడ్పిటిసి రామ్ మోహన్ రావులు పంపిణీ చేశారు. కిట్ బాక్సుల్లో అందజేసిన ఖర్జుర నెయ్యి, మల్టీ విటమిన్ గోధుమలు, విటమిన్ మాత్రలను వినియోగంపై వైద్యాధికారి నరేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, ఐసిడిఎస్ సిడిపిఓ నర్సింగ రాణి, ఎంపివో వాసవి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ పవిత్ర, అంగాన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## పారమితలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

**కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:** స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో రక్షాబంధన్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పారమిత విద్యాసంస్థల చైర్మన్ ఇ. ప్రసాదరావు హాజరై విద్యార్థులకు అధ్యాపక బృందానికి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో భాగంగా చిన్నారులు స్వయంగా తయారు చేసిన రాఖీలను కట్టుకున్నారు. రాఖీ ప్రాశస్త్యాన్ని తెలిపే నాటికను చిన్నారులు చూడముచ్చటగా ప్రదర్శించారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు చేసిన గాన, నృత్య ప్రదర్శనలు అందరిని అలరించాయి. అనంతరం డైరెక్టర్ రశ్మిత ప్రసాద్ జన్మదినం సందర్భంగా విద్యార్థులు రశ్మితతో కేక్ కట్ చేయించి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ప్రసూన అనూకర్ రావు, వినోద్ రావు, వియయం ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్







**నేరడిగొండ, ప్రభాతవార్త**

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశమంతటా ఆజాదీకా అమృత్ మహోత్సవం పేరిట స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్నారు. ఇందులో భాగంగా గురువారం నేరడిగొండ పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్ నిర్వహించారు. ఉదయం 6గంటలకు కుంటాల ఎక్స్ రోడ్ నుంచి బుద్దికొండ గ్రామం వరకు పెద్ద ఎత్తున రన్ చేపట్టారు. మండల యువతీయువకులు, జడ్పీటీసీ ఆనిల్ జాదవ్, ఎంపీపీ రాథోడ్ సజన్, సర్పంచ్ పెంట వెంకటరమణ, ఉప సర్పంచ్ ఏలేటి దేవేందర్‌రెడ్డి, ఎమ్మార్వో పవన్‌చంద్ర, ఎంపీడీఓ అబ్దుల్ సమద్, ఎస్సై మహేందర్, గణేష్, పంచాయతీ కార్యదర్శి రాఘవేంద్ర, ఆయా పాఠశాలల విద్యార్థులు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

**తలమడుగు, ప్రభాతవార్త**

75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాల్లో భాగంగా తలమడుగు మండల కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్‌ను గురువారం మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, యువకులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. తలమడుగు నుంచి కొత్తూర్ వరకు 2కే రన్ చేశారు. మండల ఎస్సై ప్రవళిక మాట్లాడుతూ ఎంతో మంది త్యాగ ఫలితమే ఈరోజు మనం ఇంత స్వేచ్ఛగా 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవాలను జరుపుకుంటున్నామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కల్లెం కరుణాకర్‌రెడ్డి, ఎంపీడీఓ రమాకాంత్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్,



ఎంపీఓ దిలీప్‌కుమార్, బోథ్ టీఆర్ఎస్ అధికార ప్రతినిధి మొట్టే కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

**సిరికొండ, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని 72వ స్వర్ణ వజ్రోత్సవంలో భాగంగా గురువారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల కేంద్రం నుంచి రెండు కిలో మీటర్ల పాటు అధికారులు, ప్రజా ప్రతినిధులు రన్ చేస్తూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సర్వరజ్ నాయబ్, ఎఫ్ఆర్ఓ హమద్, ఎస్సై నిరేష్‌కుమార్, సర్పంచ్ నర్మద పెంటన్న, అధికారులు పాల్గొన్నారు.

**జైనథ్, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో 75వ స్వాతంత్ర భారత వజ్రోత్సవ కార్యక్రమంలో భాగంగా గురువారం జైనథ్ మండల కేంద్రంలో విజ్ఞాన్ మోడల్ స్కూల్ నుంచి రైతు వేదిక వరకు ఫ్రీడం రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మారిశెట్టి గోవర్ధన్, జడ్పీటీసీ తుమ్మల అరుంధతి వెంకట్‌రెడ్డి, రైతు బంధు మండల కోఆర్డినేటర్ లింగారెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, సీఐ కోల నరేష్‌కుమార్, ఎస్ఐ పెర్సిన్ బిట్ల, ఎమ్మార్వో రాఘవేంద్ర రావు, ఎంపీడీఓ గజానన్, ఎంపీఓ వెంకట్‌రాజు, పలు రాజకీయ నాయకులు సర్పంచుల, ఎంపీటీసీ, ఉప సర్పంచులు, సొసైటీ డైరెక్టర్లు, పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, వారివారి కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

# ఆదిలాబాద్ వార్త





## సమాజ సేవలో సఫా బైతుల్ మాల్ సేవలు మరువలేనివి

- 40 మందికి పింఛన్లు పంపిణీ
- ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్

**ఉట్నూర్, ప్రభాతవార్త**

సమాజ సేవలో సఫా బైతల్ మాల్ సేవలు మరువలేనివని ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ జనార్ధన్ రాథోడ్ అన్నారు. గురువార 40 మందికి పింఛన్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజసేవలో సఫా బైతుల్ మాల్ ఆధ్వర్యంలో కులాలకు మతాలకు అతీతంగా 40 మందికి పింఛన్లను పంపిణీ చేసి, ఒకరికి నెల మూడు వందల రూపాయలు పంపిణీ చేయడం అభినందనీయమని పేర్కొన్నారు కరోనా సమయంలో వరద సమయంలో అందరికీ అన్నం పెట్టి ఆదుకున్నారని తెలిపారు. మనం ఉన్నదాంటోలన సేవ చేస్తే మనకు దేవుడు రెట్టింపు ఇస్తాడని అన్నారు. ఈకార్యక్రమంలో లకారం మాజీ సర్పంచ్ మర్సకోల తిరుపతి, మిర్జాబేక్, జావిద్, మున్నా, జుబేర్ భాయ్, ఆర్ఫాస్, ఆఫీస్, సాజిద్, ఆఫీస్ సమీర్, నోమాని తదితరులు పాల్గొన్నారు.

## నియామక పత్రం అందజేత

**సిరికొండ, ప్రభాతవార్త**



గత కొన్ని నెలల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్ విధిలో నుంచి తీసేయడం జరిగింది. వారిని మళీళ్ల విధులకు తీసుకున్నందున సిరికొండ మండలంలోని ఎంపీడీఓ ఫీల్డ్ అసిస్టెంట్‌లకు నియామక పత్రాన్ని అందజేశారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**



తలమడుగు ఆదివాసీ తుడుందెబ్బ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. తలమడుగు ఆదివాసీ తుడుందెబ్బ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గెడం ప్రభాకర్ ప్రధాన కార్యదర్శిగా నారా వెంకన్న, కోశాధికారిగా దుర్వ ధర్ము, ఉపాధ్యక్షులుగా బీమ్రారావు, విజయ్, శ్రీకాంత్, నరేందర్, సలహాదారులుగా నీలగిరి అశోక్, దంతే రమేశ్, గోవింద్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసీ ముద్దుబిడ్డ కుమురంభీం స్ఫూర్తితో ఆదివాసీ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించాలన్నారు. త్వరలోనే మండల కేంద్రంలో కుమురంభీం విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.



## హర్ ఘర్ తీరంగా.. బీజేపీ ర్యాలీ

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

దేశ స్వాతంత్ర్యం 75 వసంతాలు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తీరంగా ఘర్ ఘర్ తీరంగా కార్యక్రమాన్ని ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ చేపట్టారు. ఈకార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, నాయకులు దేశభక్తి నినాదాలు చేస్తూ పురవీధుల గుండా కవాతు చేశారు. వినాయక్ చౌక్, దేవిచంద్ చౌక్ మీదుగా గాంధీచౌక్ చేరుకొని గాంధీజి విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈనెల 13వ తేదీ నుంచి 15వ తేదీ వరకు ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై అందికీ కనబడేలా జెండాలను కట్టాలన్నారు ఈకార్యక్రమంలో జిల్లా నాయకులు ఆధినాథ్, వేణుగోపాల్, వేదవ్యాస్, లాలామున్న, జ్యోతిరెడ్డి, రత్నాకర్‌రెడ్డి పాల్గొన్నారు.



## గిరిజన గ్రామాల సమస్యలు పరిష్కరించండి

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**

ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా గురువారం తలమడుగు మండలంలోని తహసీల్దార్ కార్యాలయానికి వచ్చిన ఐటీడీఏ పీఓ వరణ్‌రెడ్డిని శాలువాతో తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్ సన్మానించారు. అనంతరం మండలంలోని పలు గిరిజన సమస్యలను విన్నవించి వినతి పత్రాన్ని అందజేవారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీపీ కల్యాణం లక్ష్మీ రాజేశ్వర్, నాయకులు రమేశ్‌రెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో పల్లకి ఊరేగింపు

**ఆదిలాబాద్, ప్రభాతవార్త**



తలమడుగు మండల కేంద్రంలో సాయి పల్లకిని భక్తిశ్రద్ధలతో పల్లకి ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. 21వ రోజు సాయిబాబా దీక్ష పట్టిన బాబా భక్తులు గ్రామస్తులు, గ్రామ పురవీధులలో సాయిబాబా స్మరణతో బిక్షాటనకు, పల్లకి ఊరేగింపు నిర్వహించారు.

## సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థుల వినతి

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా గ్రామాలకు చెందిన గ్రామస్థులు ఎమ్మెల్యే ఆత్రం సక్కు దృష్టికి తీసుకొచ్చారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రెబ్బెన మండలం ఫాక్స్ చైర్మన్ సంజీవ్, గంగాపూర్ ఆలయ చైర్మన్ వెంకటేశంలు గంగాపూర్ గ్రామంలోని పూలాజి బాబా, ధ్యానమందిరం వద్ద షెడ్ నిర్మించాలని అదే విధంగా కెరమెరి మండలంలోని గోయగాం గ్రామ పంచాయతీలో శివాలయం వద్ద షెడ్ నిర్మించడానికి నిధులు మంజూరు చేయాలని వేరు వేరుగా వినతిపత్రాలు అందజేశారు. దీనికి స్పందించిన ఎమ్మెల్యే షెడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం అందజేసిన వారిలో కెరమెరి ఎంపిపి మోతిరాం, గోయగాం గ్రామ పంచాయతీలోని ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.










# జాతీయ సమైక్యతను చాటేలా ఫ్రీడం రన్

**⁕ ఉత్సాహంగా పాల్గొన్న అధికారులు, ప్రజా ప్రతినిధులు**

మంచిర్యాల,ప్రభాతవార్త

స్వతంత్ర భారత వజ్రోత్సవాల సందర్భంగా గురువారం రోజు మంచిర్యాల పట్టణంలో కలెక్టర్ భారతి హోలీకేరి, మంచిర్యాల ఇంచార్జి డిసిపి అచల్ మహజన్ ఐపిఎస్, డీఎఫ్ఓ శివాని దుగ్గే, స్థానిక ఎమ్మెల్యే దివాకర్‌రావులు కలిపి ఫ్రీడం రన్‌ను ప్రారంభించారు. మంచిర్యాల పట్టణం ఐబి చైరస్తా నుండి ప్రారంభమై బెల్లంపల్లి చౌరస్తా మీదుగా బాయ్స్ హాస్టల్ గ్రౌడ్ వరకు కొనసాగింది. పోలీసు అధికారులు , సిబ్బంది జాతీయ త్రివర్ణ జెండా కలర్ ఉన్న టీషర్టు ధరించి ఫ్రీడమ్ రన్నింగ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. కలెక్టర్, ఇంచార్జి డీసిపి, ఎమ్మెల్యే, ఇతర అధికారులు రన్నింగ్‌లో పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై, జై హింద్ అంటు నినాదాలు చేసుకుంటూ విజయవంతంగా రన్నింగ్ కొనసాగింది. మన రాబోవు తరాల గురించి భారత జాతి శ్యాతిని స్వతంత్ర పోరాటం యొక్క ఫలితాలను స్వాతంత్ర్యం యొక్క ప్రాముఖ్యతను తెలియపరచవలసిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని సూచించారు. స్వతంత్ర్యం సిద్ధించడానికి ఎంతో మంది త్యాగాలు చేయడం జరిగిందని మహానుబావుల జీవితచరిత్రలు చదివి వాళ్ల ఆశయాలకు అడుగులు వేయాలని సూచించారు. ఇప్పుడు మనము అనుభవిస్తున్న ఈ స్వతంత్ర్యం వెనుక ఎంతో మహనుబావుల వెలకట్టలేని ప్రాణత్యాగం ఉందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ తిరుపతిరెడ్డి, సీఐ నారాయణ మరియు పోలీసు అధికారులు, సిబ్బంది, మంచిర్యాల పట్టణ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండల కేంద్రంలో భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రీడం 2కే రన్‌ను గురువారం నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌక్ నుండి ఎల్లమ్మ గుడి వరకు సాగిన 2కే రన్‌లో సుమారు 500 మందికి పైగా యువకులు, వివిధ పాఠశాలల విద్యార్తులు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్‌లో భాగంగా అందరిలో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. ఈ 2కే రన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన యువకులకు పోలీసుల ఆధ్వర్యంలో బహుమతులు ప్రధాన చేశారు.

లక్ష్మణచందా,ప్రభాతవార్త

లక్ష్మణచందాలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడం రన్ ఉత్సహంగా జరిగింది. గురువారం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రీడం రన్‌లో ఎంపిపి పద్మ పాల్గొని ప్రారంభించారు. మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం నుండి ప్రారంభమైన 2కేరన్ కేజీబివి వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కవితారెడ్డి , జడ్పిటిసి రాజేశ్వర్, ఎంపిడివో శేఖర్, రమేష్, ఎస్ఐ రాహుల్, ఏవో ప్రవీణ్, వైద్యుడు శ్రీకాంత్, సర్పంచ్ ముత్యంరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముధోల్, ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముధోల్‌లో గురువారం రోజున పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీసులు ఆజాదికా అమృత్ మహోత్సవం కార్యక్రమంలోభాగంగా 2కే రన్ నిర్వహించారు. స్థానిక జ్యోతిబాపులే విగ్రహం వద్ద నుండి అంబేద్కర్ చౌరస్తా , బైపాస్ రోడ్డు మీదుగా రెండు కిలోమీటర్లు జాతీ జెండాను చేతబట్టి పరిగెత్తారు. 2కే రన్ స్థానిక తహసీల్దార్ శ్యాంసుందర్ జెండాను ఊపి ప్రారంభించారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో అమరులైన త్యాగధనులను స్మరించుకోవడంతో పాటు అమృత్ మహోత్సవాలను జరుపుకోవడంలో భాగంగా 2కే రన్ నిర్వహించినట్లు వెల్లడించారు. ముధోల్ సర్కిల్ పరిధిలోని లోకేశ్వరం, బాసర, తానూర్ మండలాల్లో సైతం పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్ నిర్వమించారు. విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిదులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతీ ఒక్కరు స్వాతంత్ర్య ఉద్యమం గురించి తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్‌బబు, ముధోల్ ఎస్ఐ తిరుపతి, వైద్యాధికారులు విజయ్ ఆనంద్, స్థానిక సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, ఎంపిటిసి సభ్యుడు దేవోజి భూమేష్, స్థాని ప్రజా ప్రతినిదులు, అధికారులు, యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







## పాఠశాలలో ముందస్తు రక్షాబంధన్ వేడుకలు

పెంబి,ప్రభాతవార్త

పెంబి మండలంలోని పలు పాఠశాలల్లో వనవాసి కళ్యాణ్ పరిషత్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో మైసర్ల శంకర్ తెలంగాణ ప్రాంత విద్యాప్రముఖ్ హాజరై విద్యార్థులకు రక్షాబంధన్ యొక్క విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షుడు తులాల సదాశివ్, పాఠశాల చైర్మన్ గుగ్గిళ్ల భూమేష్, శ్రీనివాస్, భీమేష్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



**కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో..**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

లక్షెట్టిపేట పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినులు తన తోటి విద్యార్థులకు రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్, పేరెంట్స్ కమిటి అధ్యక్షుడు రమేష్ చంద్ జైన్, డైరెక్టర్లు తిరుపతి, ఎంబడి రమేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీఆర్‌ల సమ్మెకు బీజేపి మద్దతు

ముధోల్, ప్రభాతవార్త

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రమైన ముధోల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో వీఆర్ఏలు చేపట్టిన సమ్మెకు గురువారం బీజేపి పార్టీ నాయకులు మద్దతు తెలిపారు. వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు వరగంటి రాములు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు నిరసనలు కొనసాగిస్తామని వెల్లడించారు. ప్రభుత్వం తమ సమస్యలపై సానుకూలంగా స్పందించాలని కోరారు. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి దేవోజి భూమేష్, బీజేపి నాయకులు పోతన్న, శ్రీనివాస్, యోగి, సంగోళ్ల పోతన్న, గంగాధర్, వీఆర్ఏలు సాయినాథ్, సాయన్న, ధమ్మ మిత్ర, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ కేసుతో సౌది అరేబియాలో 14 సంవత్సరాలు

**✷ సౌది అరేబియాలో చివరికి తుది శ్వాస**

లక్ష్మణచందా, ప్రభాతవార్త

మండలంలోని బాబాపూర్ గ్రామానికి చెందిన మేదరి భోజన్న కొన్ని సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం సౌది అరేబియా వెళ్లడం జరిగింది. ఆరోగ్య పరిస్థితి బాగాలేక 22-06-2022 రోజున ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చడం జరిగింది. చికిత్స పొందుతూ 28-06-2022 రోజున తుది శ్వాస విడిచారు. (మరణించారు) రఫీ ఫులూర్ కెరళ ఇండియన్ ఎంబసి సహకారంతో అనంత్‌రెడ్డి సౌది అరేబియా రియాద్ కోర్ టీం సభ్యులు చనిపోయిన రోజు నుండి వారం పది రోజులు తన సొంత పనులను వదిలిపెట్టి తిరగడం జరిగింది. మృతదేహాన్ని ఇంటికి పంపించడానికి ఒడియన్ ఎంబసి వెళ్లి పనులన్నీ పూర్తిచేసి 45 రోజులకు స్వగ్రామం చేరింది. అంత్యక్రియలు పూర్తిచేశారు. మృతుడికి నలుగురు ఆడపిల్లలు, ముగ్గరికి వివాహం కాగా చివరి బిడ్డ మృతుడికి కర్మకాండ జరిపించింది. ఇండియాలో గ్రామ సర్పంచ్ విద్య మృతదేహాన్ని హైదరాబాద్ విమానాశ్రయం నుండి మృతుడి గ్రామానికి చేర్చేందుకు ఉచిత అంబులెన్స్ సౌకర్యం కల్పించిన ఎన్ఆర్ఐ డిపార్ట్‌మెంట్ చిట్టిబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. పారుగల్ఫ్ దేశాల్లో అక్రమ కేనుల ద్వారా ఇంటికి రాలేక ఎంతో మంది తెలంగాణ బిడ్డలు ఇబ్బందిపుతున్నారు. గల్ఫ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని నవతెలంగాణ ఎన్ఆర్ఐ పాలసీ అమలు చేసి గల్ఫ్ దేశాలు ఇబ్బంది పడుతున్న గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని మృతుడు భోజన కుటుంబానికి తక్షణ సహాయం కింద 5 లక్షలు ప్రకటించాలి. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీవిద్య విడిసి సభ్యులు, జిడబ్ల్యూఏసీ కార్యవర్గం సభ్యులు , గ్రామస్థులు పాల్గొన్నారు.





# కాంట్రాక్ట్ కార్మికులు హక్కులకై సమ్మె

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణిలోని కాంట్రాక్ట్ కార్మికుల హక్కులకై సమ్మె తప్పదని ఏఐటియుసి నాయకులు తెలిపారు. బుధవారం శ్రీరాంపూర్ సివిల్ కార్యాలయం వద్ద కార్మికులతో మాట్లాడుతూ సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, 30 శాతం పిఆర్సీ ఇస్తామని 3 నెలల గడువు పెట్టి కాంట్రాక్ట్ సంఘాలతో అగ్రిమెంట్ చేసి అమలు చేయకుండా యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సెప్టెంబర్ 9 నుండి జరిగే సమ్మెకు యాజమాన్యమే బాధ్యత వహించాలని తెలిపారు. ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సిఎంపిఎఫ్ వివరాలు సత్వరమే తెలియజేయాలని, సింగరేణిలో ఖాళీగా ఉన్న క్వార్టర్స్‌ను కాంట్రాక్ట్ కార్మికులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని, లేని యెడల కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ పిలుపు మేరకు సెప్టెంబర్ 9 నుండి నిరవధిక సమ్మెకు కాంట్రాక్టు కార్మికులు సిద్ధంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి ముష్కె సమ్మయ్య, జిల్లా సెక్రెటరీ మేకల దాసు, మండల సెక్రెటరీ దొడ్డిపట్ల రవీందర్, నాయకులు నర్సింగరావు, తిరుపతి, వేణు, సంపత్, సమ్మయ్య, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్








నస్పూర్, ప్రభాతవార్త

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలో 2కె రన్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐ సంజీవ్ ఆధ్వర్యంలో, శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జైపూర్ ఏసిపి నరేందర్, సిఐ రాజు ఆధ్వర్యంలో 2కె రన్ నిర్వహించి, ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక యువకులు, విద్యార్థులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్‌టౌన్, ప్రభాతవార్త

పట్టణంలోని స్థానిక ఎన్‌టిఆర్ చౌరస్తా నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు గురువారం కాగజ్‌నగర్ పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి జెండా ఊపి 2కేరన్‌ను ప్రారంభించారు. 2కే రన్‌లో ఉపాధ్యాయులు, పలువురు ప్రముఖులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా అడిషనల్ కలెక్టర్ ఉత్సాహంగా పాల్గొన్నారు. 2కే రన్‌లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికి పండ్ల రసాలు, పండ్లను అందించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పి కరుణాకర్, మున్సిపల్ కమీషర్ అంజయ్య, తహసీల్దార్ ప్రమోద్‌కుమార్, టౌన్ సీఐ రవీందర్, ఎస్‌ఐలు సాగర్, సోనియా, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్, కౌన్సిలర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెంచికల్‌పేట్, ప్రభాతవార్త

పెంచికల్‌పేట్ మండలంలో గురువారం ఉదయం 7 గంటలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వజ్రోత్సవ వేడుకల్లో భాగంగా ఎస్ఐ రమన్‌కుమార్ 2కే రన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈకార్యక్రమంలో మండల పరిసర గ్రామాలైన ఎల్లూర్, బొంబాయిగూడ, ఎల్కపల్లి, చేడ్వాయి పంచాయతీలలోని యువకులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. 2కే రన్ కార్యక్రమంలో బొంబాయిగూడ ప్రథమ స్థానం, ఎల్లూర్ ద్వితీయ స్థానంలో నిలువగా పెంచికల్‌పేట్ కేజిబివి విద్యార్థిని ప్రథమ స్థానం, ఎల్లూర్ ఆశ్రమ పాఠశాల విద్యార్థిని ద్వితీయ స్థానాలు సాధించారు. వీరికి ఈనెల 15వ తేదిన బహుమతులు ప్రధానం చేస్తామని ఎస్ఐ




రమన్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ అనంతరాజు, ఎంపీడిఓ గంగాసింగ్, ఎంఈఓ రమేష్‌బాబు, తెరాస మండల అధ్యక్షుడు చౌదరి తిరుపతి, జాగృతి అధ్యక్షుడు నగునూరి శ్రీనివాస్, సర్పంచ్ చంద్రమౌళి, పీఈటి శ్రీధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, పోలీసు ఇబ్బంది పాల్గొన్నారు.

జైనూర్, ప్రభాతవార్త

జైనూర్ మండలంలో వీధులన్నీ తిరంగామయమయ్యాయి. స్వాతంత్ర్య వజ్రోత్సవంలో భాగంగా గురువారం జైనూర్ మండల కేంద్రంలో 2కే రన్ నిర్వహించారు. మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలతో పాటు కళాశాలలో , ఆశ్రమ విద్యార్థులు, వ్యాపారవేత్తలు, అధికారులు, ప్రజా ప్రతినిధులు పొచ్చంలొద్ది వరకు 2కే ఫ్రీడం రన్ నిర్వహించారు. జైనూర్‌లో ఈ ఫ్రీడం రన్ కార్యక్రమానికి ఎంపీపీ కుమ్ర తిరుమల, పద్మక్ష కనక రాజు, రాష్ట్ర హజ్‌కమిటి సభ్యుడు ఇంతియాజ్ లాల, తహసీల్దార్ సాయన్న, ఎంపిడిఓ ప్రభుదయ, సీఐ రామకృష్ణ, ఎస్ఐ మధుకర్, మండల విద్యాధికారి కుడ్మెత సుధాకర్‌లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపిలు చిర్లె లక్ష్మణ్ , ఆత్రం ప్రకాష్, మండల కోఆప్షన్ షభ్యుడు ఫెరోజ్‌ఖాన్, షాదుల్, ఐకేపి ఏపిఎం సుజాత, మండల వైద్యాధికారి నాగేంద్ర, నరేష్, సర్పంచ్‌లు పార్వతి లక్ష్మణ్, మడావి ళ భీంరావు, కుంర శ్యాంరావు, సిడాం భీంరావు, గోవింద్ రావు, ఎంపిటిసి భగవంత్‌రావు, జుగాదిరావు, సీనియర్ నాయకులు మెస్రం అంబాజిరావు, నాయకులు షేక్ అబ్బు, కనక గంగారాం, కనక వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, ప్రభాతవార్త

భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం పోలీసుల ఆధ్వర్యంలో ఫ్రీడం 2కే రన్ నిర్వహించారు. ఈ 2కే రన్ కార్యక్రమాన్ని ఎంపిపి పెందూర్ మోతిరాం, వైఎస్ ఎంపి సయ్యద్ అబ్దుల్ కలాం, ఎస్ఐ వెంకటేష్ ప్రారంభించారు. మండల కేంద్రం నుండి కెస్లగూడ గ్రామం వరకు ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. యువకులు, ప్రజా ప్రతినిధులు 2కే రన్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. 2కే రన్‌లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సమీర్ హైమద్‌ఖాన్, ఎంపిడిఓ సత్యనారాయణగౌడ్, సర్పంచ్ రాథోడ్ బాయినబాయి, రాథోడ్ శేషరావు, తొడసం జగన్నాథ్‌రావు, కుమ్రం నానేశ్వర్, మాజీ కోఆప్షన్ సభ్యుడు కుత్బుద్దీన్, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





మంచిర్యాల వార్త



## సింగరేణి ఆస్తుల పరిరక్షణపై సమీక్ష సమావేశం

**- శ్రీరాంపూర్ జియంను మర్యాదపూర్వకంగా కలిసిన చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్**

నస్పూర్, ప్రభాతవార్త

ఇటీవల చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్‌గా బాధ్యతలు చేపట్టిన శశిధర్ రాజు శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డిని గురువారం జియం కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. శ్రీరాంపూర్ ఏరియాలో సెక్యూరిటీ, సింగరేణి ఆస్తుల పరిరక్షణ అంశములపై ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి జైపూర్ ఏసిపి నరేందర్, శ్రీరాంపూర్ సిఐ రాజు, చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ శశిధర్ రాజు, జనరల్ మేనేజర్ (సెక్యూరిటి) హనుమంత రావులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాంపూర్ ఏరియాలో సింగరేణి ఆస్తులకు ఎలాంటి నష్టం జరగకుండా, సింగరేణి భూములలో ఎలాంటి అక్రమ నిర్మాణాలు జరగకుండా తీసుకోవాల్సిన అన్ని రకాల చర్యలపై చర్చించారు. సింగరేణి అధికారులు నస్పూర్ పట్టణంలోని ఆర్ అండ్ ఆర్ సైట్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సెక్యూరిటీ అధికారి మురళీమోహన్, డిజియం (సివిల్) శివ రావు, డిజియం (పర్సనల్) పి.గోవింద రాజు, క్వాలిటీ ఇంచార్జ్ కె.వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అంటువ్యాధుల పట్ల అప్రమత్తండా ఉండాలి

**- జిల్లా డిప్యూటీ డిఆండ్‌హెచ్‌ఎంవో సుధాకర్ నాయక్**

తిర్యాని, ప్రభాతవార్త

అంటువ్యాధుల అప్రమత్తంగా ఉండాలని కుమ్రంభీం జిల్లా డిప్యూటీ డిఆండ్‌హెచ్‌ఎంవో సుధాకర్ నాయక్ వైద్యాధికారులకు, వైద్య సిబ్బందికి సూచించారు. గురువారం తిర్యాని మండలంలోని గిన్నెధరి, రోంపల్లి, తిర్యాని వైద్యశాలలను సందర్శించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున వైద్యాధికారులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలను అందించాలన్నారు. అర్హులైన వారందరూ కోవిడ్ వ్యాక్సినేషన్ చేయించుకునేలా చూడాలన్నారు. గర్భిణి స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. గ్రామాల్లో వైద్యశిభిరాలను నిర్వహించాలన్నారు. ఆయన వెంట వైద్యాధికారులు కౌటిల్య, సౌమ్య, హర్షవర్ధన్, హెల్త్ ఎడ్యుకేటర్ రషీద్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

## తరగతి గదులను, వంతెనను ప్రారంభించిన ఎమ్మెల్యే

దహెగాం, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలోని ఇంటర్మీడియెట్ తరగతి గదులను గురువారం సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పిల్లలందరూ బాగా చదివి పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఎస్ఐ సనత్‌కుమార్, తహసీల్దార్ రాంమోహన్‌రావు, ఎంపీడీఓ రాజేశ్వర్‌గౌడ్, మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, జడ్పిటిసి శ్రీరామరావు, ఎస్ఓ రమాదేవి, సర్పంచ్ లక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కంభగోని సంతోష్‌గౌడ్, వైస్ఎంపిపి చౌదరి సురేష్, ఎంపిటిసి రాపర్తి జయ, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్‌లు, టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

నస్పూర్, ప్రభాతవార్త

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దేశం అంతటా హర ఘర్ తిరంగా పేరిట స్వాతంత్ర్య అమృత్ మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. బుధవారం శ్రీరాంపూర్ ఉపరితల గని వద్ద ఏరియా జనరల్ మేనేజర్ సంజీవ రెడ్డి, ప్రాజెక్ట ఆఫీసర్ పురుషోత్తం రెడ్డిలు ఉద్యోగులందరికి జాతీయ పతాకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెబొగకాసం ఏరియా ఉపాధ్యక్షుడు కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, డిజియం (పర్సనల్) పి.గోవింద రాజు, ఓసిపి మేనేజర్ జనార్ధన్, నాయకులు మంద మల్లారెడ్డి, శ్రీనివాస్, అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య భారత వజ్రోత్సవాలను ఉత్సాహంగా జరుపుకోవాలి

**● జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం సబ్‌జైలు నుండి చెక్‌పోస్టు మీదుగా గాంధీ చౌక్ వరకు చేపట్టిన 2కే రన్‌లో జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్, అదనపు కలెక్టర్ రాజేశం, ఎస్పీ సురేష్‌కుమార్, ఎమ్మెల్యే ఆత్రం సక్కులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ చౌక్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం 75 సంవత్సరాల స్వాతంత్ర్య వేడుకలు నిర్వహించుకుంటామని, యువత, విద్యార్థులు కష్టపడి 2047లో నిర్వహించే శతసంవత్సర వేడుకల్లో ప్రపంచంలోనే భారతదేశాన్ని మొదటి స్థానంలో ఉంచాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈనెల 8వ తేదీ నుండి 22వ తేదీ వరకు ప్రతీ రోజు వివిధ కార్యక్రమాలు





నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2కే రన్ విజయవంతం చేయడానికి కృషిచేసిన పాఠశాల విద్యాశాఖ, ఇంటర్మీడియెట్ విద్యాశాఖ, గిరిజన విద్యాశాఖ అధికారులను అభినందించారు. జడ్పిచైర్‌పర్సన్ కోవలక్ష్మి మాట్లాడుతూ స్వతంత్ర్య స్ఫూర్తితో ప్రతీ ఒక్కరు వజ్రోత్సవాల్లో పాల్గొనాలని తెలిపారు. జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు మరువలేనివని అన్నారు. పుట్టిన దేశం కోసం సేవ చేయడానికి కలిసి కట్టుగా సమైఖ్యతభావాన్ని కల్గి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, అదనపు ఏఎస్పీ ఏఆర్ భీంరావు, డిసిడిఓ మణెమ్మ, డీఐఈఓ శ్రీధర్ సుమన్, డీఎస్పి శ్రీనివాస్, ఆసిఫాబాద్ పట్టణ సీఐ రాణా ప్రతాప్, వివిధశాఖ అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.




## అధికారమే లక్ష్యంగా మతాల మధ్య చిచ్చుకు కుట్ర

**- కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ నియోజకవర్గ ఇంచార్జి రాథోడ్ గణేష్**

కెరమెరి,ప్రభాతవార్త

పెట్టుబడి దారులచే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తున్నాయని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాథోడ్ గణేష్ అన్నారు. గాదిగూడలో మొదలు పెట్టిన ఆజాది కా గౌరవ్ యాత్రలో భాగంగా పాదయాత్ర గురువారం కెరమెరికి చేరుకుంది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బస్టాండ్‌లో ఉన్న గాంధీ ,మహాత్మాజ్యోతిబాపులే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అధికారం చేపట్టి ఎనిమిదేళ్ల కాలంలో చేసిందేమీ లేదని మతాల మధ్య చిచ్చు పెట్టి మత విద్రోహానికి పాల్పడుతున్నాయని అన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీకరణ చేసి అంబాని లాంటి పెట్టుబడి దారులకు ప్రయోజనం చేకూరేలా కేంద్ర ప్రభుత్వ వ్యవహిస్తుందని అన్నారు. ఎస్సీ,ఎస్టీ, బడుగు బలహీన వర్గాల ప్రజలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆత్రం కుసుంరావు, నాయకులు రాథోడ్ సుదర్శన్, జైనూర్, గాదిగూడ మండల అధ్యక్షులు షాదుల్, ముజ్జు, బాపురావు, తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల వినియోగంలో జాగ్రత్తలు పాటించాలి

దహెగాం,ప్రభాతవార్త

ఎరువుల వినియోగంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని ఏవో వంశీకృష్ణ రైతులకు సూచించారు. గురువారం హత్తిని క్లస్టర్‌లోని కొంచవెల్లి గ్రామంలో క్షేత్ర పర్యటన నిర్వహించి రైతులకు ఎరువుల వాడకపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి పంటలో ఎకరాకు 114 కిలోల యూరియా , 40 కిలోల పొటాస్ పత్తి విత్తిన 20,40,60,80 రోజులకు ధపాలుగా వేయాలని సూచించారు. రైతు భీమా చేసుకోని రైతులు ఈనెల 13లోగా చేయించుకోవాలన్నారు. ప్రధానమంత్రి కిసాన్ సన్మాన్‌నిధి యోజన కొరకు కేవైసీ చేసుకోని రైతులు ఈనెల 14లోగా చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

## అక్రమ కలప పట్టివేత

ఆసిఫాబాద్‌రూరల్,ప్రభాతవార్త

అక్రమంగా తరలిస్తున్న కలప దుంగలను పట్టుకున్న సంఘటన ఆసిఫాబాద్ రేంజ్‌లో చోటు చేసుకుంది. ఎఫ్‌ఆర్‌ఓ అప్పల కొండ తెలిపిన వివరాల ప్రకారం.. డీఎఫ్‌ఓ ధినేష్‌కుమార్ ఆదేశాలతో ముందస్తు సమాచారం మేరకు కెరమెరి వైపు నుండి 2 వాహనాల్లో అక్రమంగా కలప రవాణా అవుతుందని తెలియడంతో పట్టణంలోని చెక్‌పోస్టు వద్ద సమాచారం అందించినట్లు తెలిపారు. దీంతో సిబ్బంది 2 బృందాలుగా ఏర్పడి బుధవారం రాత్రి నుండి గురువారం ఉదయం వరకు చెక్‌పోస్టు వద్ద తనిఖీలు నిర్వహించగా రెండు వాహనాల్లో వేరు వేరుగా 30 కలప దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీటి విలువ 1లక్ష65వేల982 రూపాయలు ఉంటుందని తెలిపారు. అక్రమంగా కలపను రవాణా చేస్తున్న రెబ్బెన మండలానికి చెందిన సాగర్, మంచిర్యాలకు చెందిన లక్ష్మణ్‌పై కేసు నమోదు చేసి కలప దుంగలను రేంజ్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఈ తనిఖీల్లో డిప్యూటి రేంజ్ అధికారి ప్రవీణ్‌కుమార్, తిర్యాణి రేంజ్ సెక్షన్ అధికారులు విజయ్‌కుమార్, మహేందర్, బీట్ అధికారులు ప్రకాష్, అనిల్, స్వప్న, చెక్‌పోస్టు సిబ్బంది పాల్గొన్నారు.



## గిరిజన విద్యార్థినికి సన్మానం

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

జేఈఈ మేయిన్స్‌లో ర్యాంక్ సాధించిన కుమ్రం భీం జిల్లా విద్యార్థిని దరావత్ నాగేశ్వరిని సింగిల్ విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్ అభినందించారు. గురువారం జిల్లా కేంద్రంలోని తన నివాసంలో ఉత్తమ ర్యాంక్ సాధించిన విద్యార్థినిని శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గ్రామం , వ్యవసాయ కుటుంబంలో జన్మించి ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ జేఈఈ మేయిన్స్‌లో జాతీయ స్థాయిలో 2371వ ర్యాంక్ రావడం గర్వకారణమని అన్నారు. భవిష్యత్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు గంధం శ్రీనివాస్, పెంటయ్య, మల్లేష్, సలీం, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త





## 13న కోనేరు నిత్యాన్నదాన సత్ర ప్రథమ వార్షికోత్సవం

**✲ హాజరు కానున్న టిటిడి వేద పండితులు**

కాగజ్‌నగర్,ప్రభాతవార్త

కాగజ్‌నగర్ పట్టణంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప కోనేరుచారిటబుల్ ట్రస్టు ద్వారా నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రం ప్రథమ వార్షికోత్సవం ఈనెల 13 శనివారం నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తెలిపారు. కాగజ్‌నగర్ పట్టణానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఒకపూట ఆకలి తీర్చాలనే సంకల్పంతో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప , కోనేరు పరివారం నిర్వహించతలపెట్టిన నిత్యాన్నదాన సత్రం ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా నిర్వహిస్తున్న ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా నిత్యాన్నదా సత్రంలో ప్రముఖ పండితులు కమలాకర్ శర్మ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థాన పండితులచే శ్రీ వెకంటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించి అనంతరం అన్నదాన కార్యకమ్రాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిత్యాన్నదాన కార్యక్రమానికి ఈ సంవత్సర కాలం పాటు దిగ్విజయంగా కొనసాగించేందుకు సహకరించి దాతలందరికి ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రమాదేవి దంపతులచే ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యకమ్రానికి ప్రజలు, కోనేరు అభిమానులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## పంటల రక్షణకు రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని

**✦ మండల వ్యవసాధికారి రామకృష్ణ**

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

పంటల రక్షణకు రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. గురువారం కాగజ్‌నగర్ మండలంలోని బురదగూడ, బోరిగాం,నందిగూడ గ్రామాలలో పర్యటించి పంట చేలను సందర్శించారు. ప్రస్తుతం కురుస్తున్న భారీ వర్షాలకు అలాగే మబ్బు పట్టిన వాతావర పణానికి పత్తి మొక్కల్లో నల్ల మచ్చలు, తెగులు మరియు బ్లాక్ ఆర్మ్ అనే బ్యాక్టీరియా రోగం గమనించడం జరిగిందని వర్షాకాలంలో మబ్బుపట్టిన వాతారణంలో ఈ తెగులు వ్యాప్తి అధికంగా ఉంటుందని దీని నివారణకు 200 లీటర్ల నీళ్లలో 600 గ్రాముల కాపర్ ఆక్సిక్లోరైట్ మరియు 20 గ్రాముల ప్లాంటామైసిన్ మందులను 15 రోజుల వ్యవధిలో మూడు నుండి నాలుగు సార్లు పిచికారి చేసుకోవాలని రైతులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులు భీమా పథకానికి దరఖాస్తు గడువును ఈనెల 13వ తేదీ వరకు పొడగించడం జరిగిందని అర్హులైన రైతులు దరఖాస్తు చేసుకోవాలని అదే విధంగా పీఎం కిసాన్ పథకం పొందుతున్న రైతులు ప్రతీ ఒక్క రైతు ఈ-కేవైసీ చేసుకోవడానికి ఈనెల 15 వరకు గడువు పొడగించినందున రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ కోరారు.



# సైబర్ నేరాలపై అవగాహన కల్పించడమే సైబర్ అంబాసిడర్ ప్రధాన లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

సిరిసిల్ల పట్టణంలోని సినారె కళామందిరంలో సైబర్ కాంగ్రెస్ గ్రాండ్ ఫినాలె కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, ఎస్పీ రాహుల్ హెగ్డే హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సైబర్ అంబాసిడర్ గురించి సైబర్ నేరాలు అరికట్టడం గురించి రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి సందేశాన్ని వీడియో క్లిప్పింగ్ ద్వారా ప్రదర్శించి విద్యార్థులకు చూపించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థి దశలోనే చిన్నారులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించడంలో భాగంగా ఉమెన్ సేఫ్టీ షీ టీం మరియు యంగిస్తాన్ స్వచ్ఛంద సేవా సంస్థ విభాగాల ఆద్వర్యంలో జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన సుమారు 100 మందికి పైగా చురుకైన విద్యార్థినీ విద్యార్థులకు 50 మంది ఉపాధ్యాయులను ఎంపిక చేసి వీరికి పది నెలల పాటు ఆన్‌లైన్ పద్ధతిలో వారిని రెండు పర్యాయాలు శిక్షణ అందజేయడం జరిగిందన్నారు. శిక్షణ తీసుకున్న విద్యార్థులు తన తోటి విద్యార్థులతో పాటు, సామాన్య ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించనున్నారని తెలిపారు. సెల్‌ఫోన్లు, అంతర్జాలం, ఆన్‌లైన్ వేదికల వినియోగం పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాల సంఖ్య పెరుగుతోందని, ముఖ్యంగా మహిళలు, పిల్లలే లక్ష్యంగా సైబర్ మోసాలు, వేధింపులు అధికమవుతున్నాయని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పిల్లలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించే కార్యక్రమానికి పోలీసుశాఖ, ఉమెన్స్ సేఫ్టీ వింగ్ సైబర్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎస్పీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ఆన్‌లైన్ భద్రతపై అవగాహన కల్పించాలని పోలీసుశాఖ భావిస్తోందని, తల్లిదండ్రులు, ఆడపిల్లలు, మహిళలు, యువతకు వీటిపై అవగాహన కల్పించనుందని అన్నారు. సైబర్ కాంగ్రెస్‌లో నేర్చుకున్న విషయాల్ని అంబాసిడర్లు తోటి విద్యార్థులకు, తల్లిదండ్రులకు, సమాజానికి అవగాహన కల్పించాల్సిన బాధ్యతుంటుందని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు సైతం సబైర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆన్‌లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు మాత్రమే కాకుండా అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.



గుర్తుతెలియని వ్యక్తుల నుండి వచ్చే సంక్షిప్త సందేశాలకు ప్రత్యుత్తరాలు జరపకుండా, ఎలాంటి లింక్‌పై క్లిక్ చేయకుండా జాగ్రత్త పడాలని, అదేవిధంగా బ్యాంకు అధికారులతో పేరుతో వచ్చే ఫోన్ కాల్స్‌కి ప్రజలు స్పందించవద్దని, గుర్తుతెలియని వ్యక్తులతో ఓటిపిలను పంచుకోవద్దని, బహుమతి గెలుచుకున్నారు లాంటి సందేశాలకు ప్రజలు స్పందించవద్దని తెలిపారు. జిల్లా షీ టీమ్ అధికారులు సిబ్బంది స్కూల్‌లలో మహిళలు మరియు బాలికల రక్షన గురించి ఉన్న చట్టాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి డయల్ 100, సైబర్ నేరం జరిగితే వెంటనే లేదా 24 గంటల్లోపు జాతీయ సైబర్ హెల్ప్ నెంబర్ 1930కు ఫోన్ చేసే విధానంపై జిల్లా షీ టీమ్ నెంబర్ 7901132141 పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సైబర్ అంబాసిడర్‌గా ఇల్లంతకుంట జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థి అక్షర్‌కు మొదటి బహుమతి, రుద్రవరం జడ్పీహెచ్‌ఎస్ స్కూల్ విద్యార్థి శరత్ 2వ బహుమతి, చందుర్తి మండలం సనుగుల కేజీబీవీ విద్యార్థి శ్రీజకు 3వ బహుమతిని కలెక్టర్, ఎస్పీ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, జిల్లా విద్యాధికారి డి.రాధాకిషన్, డీఎస్పీలు చంద్రకాంత్, నాగేంద్రచారి, సిఐ అనిల్ కుమార్, షీ టీం ఎస్ఐ నవత, కోఆర్డినేటర్ పద్మజ, యంగిస్తాన్ ప్రతినిధి పురుషోత్తం, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, షీ టీం సిబ్బంది, పోలీసు కళాబృందం సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రికార్డుల తనిఖీ చేసిన కలెక్టర్



**మేడిపల్లి, ప్రభాతవార్త:** మండలంలోని కొండాపూర్, వెంకట్రావ్‌పేట్ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ గుగులోతు రవి గురువారం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా కొండాపూర్ గ్రామ పంచాయితీలోని రికార్డులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసి, సర్పంచ్ అభిలాస్‌ను అభినందించారు. గ్రామంలో దళితబంధు పథకం కింద మంజూరైన లబ్దిదారుల వ్యాపారాలను పరిశీలించి, రేషన్ దుకాణంలో సరుకుల పంపిణీ తీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామంలో దీపక్ అనే లబ్దిదారునికి దళితబంధు పథకం మంజూరీ కాగా లబ్దిదారులు ఏర్పాటు చేసుకున్న సూపర్‌మార్కెట్ ప్రారంభించారు. అనంతరం పల్లె ప్రకృతి వనంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మెన్ హరిచరణ్‌రావు, ఎంపీపీ ఉమాదేవి రాజరత్నాకర్‌రావు, సర్పంచ్ జగన్‌రెడ్డి, అభిలాష్‌లతో పాటూ ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల అప్రమత్తతపై పద్యం వ్రాసిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

- కలెక్టర్ చేతుల మీదుగా బహుమతి అందజేత



**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** జిల్ ఉమెన్ సెఫ్టి వింగ్ తెలంగాణ పోలీస్, పాఠశాల విద్య శాఖ, యంగిస్థాన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత పదినెలలుగా మండలంలోని వర్షకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులను సైబర్ అంబాసిడర్‌లు, ఇక ఉపాధ్యాయుడిని సైబర్ మెంబర్‌గా నియమించి సైబర్ నేరాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి అన్‌లైన్‌లో వివిధ పోటీలు నిర్వహించగా పాఠశాలకు చెందిన అంబాసిడర్ ఒరుగంటి నితిన్ సైబర్ నేరాలపై అప్రమత్తత కల్గి ఉండే విధంగా పద్యం రాసినందుకు జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి పొంది గురువారం జగిత్యాలలో జరిగిన గ్రాండ్ ఫినాలేలో కలెక్టర్ రవి, ఎస్పి సింధూశర్మల చేతుల మీదుగా అందుకున్నాడు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం గడ్డం శ్రీనివాస్‌రెడ్డి బహుమతి పొందిన నితిన్, మెంటర్ టీచర్ మార్గం రాజేంధర్‌లను అభినందించారు.

# ఉచిత క్యాన్సర్ శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ రాహుల్ హెగ్డే





- హార్వెస్ మినిస్టరీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ శిబిరానికి విశేష స్పందన

**తంగళపల్లి, ప్రభాతవార్త :** తంగళపల్లి మండలంలోని జిల్లెళ్ల గ్రామంలో హార్వెస్ మినిస్టరీస్ ఆధ్వర్యంలో కీ.శే. బచ్చెపల్లి తిరుపతి జ్ఞాపకార్థం క్యాన్సర్ రోగాన్ని అరికట్టడానికి గోనె రెడ్డి సంఘంలో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరానికి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఉచిత క్యాన్సర్ శిబిరానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ క్యాన్సర్ ప్రాథమిక దశలోనే గుర్తిస్తే మందుల ద్వారా నివారించవచ్చని అన్నారు. ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు మంచి నాణ్యమైన ఆహారాన్ని నీటిని తీసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 300 మంది పాల్గొని ఏడు రకాల వ్యాధులకు పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి, కూతురు ఆరాధ్య, జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మాట్ల మధు, జిల్లా టిఆర్ఎస్ నాయకులు బొల్లి రామ్మోహన్, ఫ్యాక్స్ చైర్మన్ కోడూరు భాస్కర్‌గౌడ్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు చెన్నమనేని వెంకట్‌రావు, మాజీ ఫ్యాక్స్ చైర్మన్ విజయేందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ సతీష్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

- కరీంనగర్ సిపి సత్యనారాయణ

**కరీంనగర్ క్రైం, ప్రభాతవార్త:** సైబర్ నేరాలపై విధ్యార్థులందరూ అవగాహన కలిగి ఉండాలని కరీంనగర్ పోలీస్ కమిషనర్ సత్యనారాయణ అన్నారు. విద్యార్థులను ఆన్‌లైన్ మోసాల పట్ల చైతన్యవంతులను చేయడానికై యంగిస్తాన్ సొసైటీ సహకారంతో నిర్వహించిన ఆన్‌లైన్ శిక్షణ కార్యక్రమాల ముగింపు సంధర్భంగా గురువారం కలెక్టరేట్ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గరిమ అగర్వాల్‌లు





మాట్లాడారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన వారికి సహాయపడి భరోసా కల్పిస్తామన్నారు. విధ్యార్థులు ఎలాంటి ఇబ్బందులున్నా తల్లిదండ్రుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. చైతన్యవంతులైన విధ్యార్థులు ఇతరులకు బోధించాలని సూచించారు. అవగాహన లేని యాప్‌లను వినియోగించకూడదని పేర్కొన్నారు. సైబర్ నేరాల పట్ల రూపొందించిన హ్యాండ్ బుక్ ఉపయోగకరంగా ఉందన్నారు. సోషల్ మీడియాను అవసరాల మేరకే వినియోగించాలని సూచించారు. వర్చువల్ విధానం ద్వారా రాష్ట్ర డిజిపి మహేందర్‌రెడ్డి సందేశాన్ని వినిపించారు. ప్రతిభ చూపిన విధ్యార్థులు, ఉపాధ్యాయులు, మెంటర్లకు బహుమతులను ప్రధానం చేశారు. పోలీస్ కళాబృందం, ఇతర కళాకారుల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్‌రావు, అడిషనల్ డిసిపి (ఎల్ అండ్ వో) ఎస్ శ్రీనివాస్, ఏసిపిలు తుల శ్రీనివాస్‌రావు, సి.ప్రతాప్, నోడల్ అధికారిని కృపారాణి, ఇన్స్‌పెక్టర్లు నటేష్, మల్లేశం, రమేశ్, మురళి తదితరులున్నారు.

## కేబినెట్ మీటింగ్‌లో వీఆర్‌ఏల గొంతు వినిపించండి

- మంత్రి గంగులకు విన్నవించిన వీఆర్‌ఏల జేఏసీ

**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో వీఆర్‌ఏలకు ఇచ్చిన న్యాయమైన ప్రకటనలపై ప్రస్తావించాలని కోరుతూ వీఆర్‌ఏ జేఏసీ జిల్లా చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టి రవిల ఆద్వర్యంలో గురువారం రాష్ట్ర బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు వీఆర్‌ఏలకు పేస్కేలు, వారసులకు ఉద్యోగాలు, పదోన్నతుల జీవో విడుదల చేయాలని కోరుతూ వీఆర్‌ఏల జేఏసీ జిల్లా శాఖ ఆద్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె 18వ రోజుకు చేరుకుంది. ఈ సంధర్భంగా సమ్మె శిబిరంలో వీఆర్‌ఏలందరూ బతుకమ్మ ఆడి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన హామీలను నెరవేర్చే వరకు సమ్మె విరమించబోమన్నారు. జిల్లా జేఏసీ సెక్రటరీ జనరల్ కిన్నెర కొమురయ్య, కన్వీనర్ పూరెల్ల మధు, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, బొల్లం సంపత్‌వర్మ, రేవంత్, గాజుల తిరుపతి, నవీన్‌కుమార్, అనిల్, అవినాష్, అందె రవిందర్, రాజు. సంపత్, పద్మారావు, అజిత, వనిత, చందన, స్వాతి, మమత, శైలజ తదితరులున్నారు.

